నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
సోమవారం | ఫిబ్రవరి 03, 2025 | www.navatelangana.com

## లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రెంజల్

ఎస్సీ వర్గీకరణపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈ నెల 7న హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీగారి భూమయ్య కోరారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 7న జరిగే సాంస్కృతిక మహా ప్రదర్శన ప్రతి ఇంటి నుంచి ఒక్కొక్క డబ్బు చొప్పున తీసుకొని అత్యధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం ముఖ్య నాయకురాలు యమున, జిల్లా నాయకురాలు సుదా, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు జి.పద్మ, దగ్గుల శ్రీకాంత్, శైలేష్, రమేష్, సాయిబాబా, బండారి రవి, తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా డ్రయినేజీ

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



నవతెలంగాణ-కామారెడ్డి

పట్టణంలోని హరిజనవాడలో గత కొన్ని రోజులుగా ఇండ్ల మధ్యలో ఉన్న డ్రయినేజీలో నీరు వెళ్లకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. పట్టించుకోవడంలేదని మూడో వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీల్లో చెత్త చేరడంతో సక్రమంగా మురికినీరు ప్రవహించకపోవడంతో దుర్వాసన వస్తోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడోవార్డులోని రోడ్లను సైతం శుభ్రం చేయకపోవడంతో రోడ్డు మీద చెత్త డ్రైనేజీల్లో పడిపోతుందని తెలిపారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకుని వార్డులోని రోడ్లు డ్రైనేజీలు శుభ్రమయ్యే విధంగా చూడాలని జిల్లా అధికారులను వార్డు ప్రజలు కోరుతున్నారు.

# నిబంధనలు తూచ్..!

- కనీస నిబంధనలు పాటించని ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



ఫస్ట్ ఫ్లోర్‌లో గౌతమ్‌మోడల్ స్కూల్ నిర్వహణ..

నవతెలంగాణ-కామారెడ్డి

పిల్లలు రేపటి భావి పౌరులు అని ఏనాడో పెద్దలు అన్నారు. అందుకోసం ప్రభుత్వం సైతం విద్యాహక్కు చట్టాన్ని తీసుకు వచ్చింది. కానీ విద్యాహక్కు చట్టం ఇప్పటివరకు ఏ ఒక్క కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో అమలు కావడం లేదనేది జగమెరిగిన సత్యం. విద్యా హక్కు చట్టాన్ని పాటించకుండా కొనసాగుతున్న పాఠశాలలపై జిల్లా పాలన అధకారి కలెక్టర్ దృష్టి సారించాలని విద్యార్థి సంఘాల నాయకులు, జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ప్రస్తుతం ధనార్జనే ధ్యేయంగా విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థులకు ఏమి నేర్పించాలో వాటిని పక్కన పెట్టి ఆ పాఠశాలల పేరు రాష్ట్రస్థాయిలో దేశ స్థాయిలో వినిపించాలని ర్యాంకుల పరంపర కొనసాగిస్తూ విద్యార్థులకు ఏమాత్రం విశ్రాంతి సమయం ఇవ్వకుండా లేచింది మొదలు పడకునే వరకు చదువు అంటూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి ప్రయివేటు యాజమాన్యాలు. అంతేకాకుండా పాఠశాల అంటే చుట్టూ వాతావరణం ఆహ్లాదకరంగా ఉండాలి. పాఠశాల గదులు విశాలంగా ఉండాలి. ఇవేమీ పాటించకుండా ఇరుకు గదుల్లో 40, 50 మందిని విద్యార్థి విద్యార్థులను కూర్చోబెట్టి వారికి సరైన వసతులు కల్పించకుండా విద్యను బోధిస్తున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు.

**అపార్ట్‌మెంట్లలోని కార్పొరేట్ విద్యాసంస్థలు..**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలు అపార్ట్‌మెంట్లలోనే కొనసాగుతున్నా.. అయినప్పటికీ అధికారులు మాత్రం వారికి నోటీసులు ఇవ్వడం, అక్కడి నుంచి ఖాళీ చేయించడం కానీ చేయలేకపోతున్నారు. విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలం, విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు ఉండటం లేదు. కేవలం కార్పొరేట్ విద్యాసంస్థల ఉద్దేశం మెరిట్ సాధించడం అంతే. ఆ విద్యార్థులకు శారీరక, మానసిక ధృఢత్వాన్ని ఇవ్వలేక కేవలం చదువుపైనే దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల ఒత్తిడి మేరకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటే వారిని రాజకీయ నాయకులు పాలేరు కంటే హీనంగా తిడుతూ హింసిస్తున్న ఘటనలు జరుగుతున్నాయని విద్యాశాఖ అధికారులు పేర్కొనడం గమనార్హం.

**విద్యలో రాజకీయ జోక్యం ?**

ప్రతి పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాల, వసతి గృహాల్లో సరైన వసతులు కల్పించేందుకు రాజకీయ జోక్యం అవసరమే. కానీ పేద విద్యార్థులను డబ్బుల కోసం ఇబ్బంది పెట్టే కార్పొరేట్ విద్యాసంస్థలకు రాజకీయ జోక్యం అవసరం ఉండకూడదు. ప్రభుత్వాధికారులు తాము చేసే పనులను చేయని వాళ్ళు అంతేకానీ ఇది ఫలానా వ్యక్తిది అనీ పాఠశాలకు మీరు వెళ్ళకూడదు అని హుకుం జారీ చేయకూడదని పలువురు పేర్కొంటున్నారు.

**నోటీసులు ఇవ్వడంలో వెనుకబాటు..**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్‌కు ఎదురుగా, వైన్స్ పక్కన విద్యాహక్కు చట్టానికి పూర్తిగా వ్యతిరేకంగా కొనసాగుతున్న గౌతమ్ మోడల్ పాఠశాలకు విద్యాశాఖ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి నోటీసులు జారీ చేయలేదు. గత సంవత్సరమే పాఠశాలలు ప్రారంభం కాకముందే నవతెలంగాణలో విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న పాఠశాలలపై కథనాలు ప్రచురితమయ్యాయి. అయినా విద్యా శాఖ అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సంవత్సరం గడిచినా నిబంధనలు పాటించని పాఠశాలలకు నోటీసులు జారీ చేసిన దాఖలాలు లేవు. ఈ పాఠశాలలపై గతంలో ఎన్నోసార్లు ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు.

**నర్సరీ, యూకేజీ, ఎల్కేజీ పిల్లలు ఎక్కడ చదవాలి ?**

ఏ ప్రభుత్వ పాఠశాల, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలైన నర్సరీ, యూకేజీ, ఎల్‌కేజీ పిల్లలను గ్రౌండ్ ఫ్లోర్‌లోనే వారి విద్యా బోధన కొనసాగించాలి. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపైన ఉన్న గౌతమ్ మోడల్ స్కూల్ మాత్రం ఫస్ట్ ఫ్లోర్‌లోనే అన్ని తరగతులను నిర్వహిస్తున్నారు. అందులో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు, వారికి మరుగుదొడ్ల సౌకర్యం, క్రీడాస్థలం తదితర వాటిని ఏ అధికారీ తనిఖీ చేసిన దాఖలాలు లేవు.

**ప్రమాదమని తెలిసినా..**



రోడ్డుపైనే గౌతమ్ మోడల్‌స్కూల్ బస్సులు

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారి పక్కనే గౌతమ్ మోడల్ పాఠశాల ఉంది. ఉదయం విద్యార్థులను తీసుకువచ్చి ప్రధాన రహదారిపైనే బస్సులను నిలిపి పిల్లలను దించి వేస్తూ, సాయంత్రం అదే ప్రధాన రహదారిపై వాహనాలను నిలిపి విద్యార్థులను అందులో ఎక్కిస్తుంటారు. అనుకోకుండా ఏదైనా వాహనం అదుపు తప్పి బస్సుల పైకి వస్తే ఏపాటి ప్రమాదం జరుగుతుందో ఊహించనక్కర్లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకుని కనీస విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసేలా చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

### నిబంధనల ప్రకారం కొనసాగాలని సూచించాం

- మండల విద్యాధికారి ఎల్లయ్య

గౌతమ్ మోడల్ పాఠశాలకు ఎన్నోసార్లు విద్యాహక్కు చట్టం ప్రకారం కొనసాగాలని సూచించారు. అయినా ఆ పాఠశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదు. త్వరలోనే చర్యలు తీసుకుంటాం.

### ఉద్యమాలు చేస్తాం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్ కుమార్



కామారెడ్డి జిల్లా కేంద్రంలో పాటు వివిధ చోట్ల కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు తమ ఇష్టం వచ్చినట్లుగా విద్యాసంస్థలను కొనసాగిస్తున్నాయి. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. విద్యాశాఖ అధికారులు గనక కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకుంటే తామే ఉద్యమాలు చేస్తాం. కొన్ని పాఠశాలల్లో మౌలిక వస్తువులు లేవు. మరికొన్ని ప్రైవేటు పాఠశాలల్లో తరగతి గదిలో ఉండవలసిన విద్యార్థుల కంటే ఎక్కువగా ఉంచుతూ ఇరుకు గదుల్లో విద్యను బోధిస్తున్నారు. అలాంటి వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలి.

### అపార్ట్‌మెంట్లలో నడుపుతున్న పాఠశాలను వెంటనే మూసివేయాలి

- వీఎం విఠల్, భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి



నిబంధనలకు విరుద్ధంగా అపార్ట్‌మెంట్లలో పాఠశాలలను నడుపుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. గ్రౌండ్ ఫ్లోర్‌లో మాత్రమే ప్రైమరీ పాఠశాలలు నడపాలని విద్యా హక్కు చట్టం చెబుతున్నా.. అధికారులు నోటీసులకే పరిమితమవుతున్నారు. వాటిపై చర్యలు తీసుకోవడానికి అధికారులు భయపడుతున్నారంటే కార్పొరేట్ విద్యా వ్యవస్థ ఏ విధంగా తారస్థాయికి చేరిందో అర్థం అవుతుంది. ఇప్పటికైనా ఆటస్థలం లేని పాఠశాలలపై అపార్ట్మెంట్‌లో నడుపుతున్న విద్యా సంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

### చర్యలు తీసుకోవాలి

- ఎండి ఖలీల్, విద్యార్థి సంఘం నాయకుడు



కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా నడుస్తున్న ప్రతీ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలవంచకుండా విద్యాశాఖ అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలి. అలాంటి వారికి ప్రతి ఒక్కరం సహకారం అందిస్తాం.

# కాంపౌండ్‌వాల్ నిర్మాణం.. ప్రయోజనం శూన్యం..

**ప్రతి ఇంటికీ గ్యాప్‌లు ఇవ్వడంతో మండల ప్రజల అసహనం**




నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం భద్రతకు గానూ రూ.30 లక్షల ఆర్టీసీ నిధుల వ్యయంతో ఇన్, అవుట్ రాకపోకలతో పాటు ప్రతి ఇంటికి గేటు ఉండేలా 15 గండ్లతో (గ్యాప్‌ల)తో కూడిన నిర్మాణం చేపట్టడంతో మండల వాసులు అధికారుల తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.

గత తెలుగు దేశ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టిన ప్రయాణ ప్రాంగణానికి కాంపౌండ్‌వాల్ నిర్మించలేకపోవడంతో కొన్నేండ్లుగా బస్టాండ్ ఆవరణలో చుట్టు పక్కల కాలనీవాసులు, పండ్ల, హోటల్, తదితర వ్యాపారులు చెత్తాచెదారంతో పాటు రాత్రి వేళల్లో కాలనీవాసులు ఒకటికి, రెంటికి వెళ్లడంతో బస్టాండ్ ఆవరణలో దుర్గంధమైన వాసన వెదజల్లేది. కొన్నేండ్లుగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఆర్టిసి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లభించలేదు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మోక్షం లభించిగా.. ఆర్టీసీ నిధుల నుంచి రూ.30 లక్షల నిధులు వెచ్చించి ఒక ఎకరం 40 గుంటలపై గల భూమికి గానూ ఆర్టీసీ అధికారులు నిర్మాణం చేపట్ట తలపెట్టినప్పటికీ కాలనీవాసుల చెదురు ముదురు ఘటనలు జరగగా బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి కాంపౌండ్ వాల్ నిర్మాణం తమ డిపార్ట్‌మెంటల్ పోలీసులతో నిర్మాణ పనులు చేపట్టడంతో మండల వాసులు, ప్రయాణికులు హర్షం వ్యక్తంచేశారు. ఇదిలా ఉండగా.. డిపో మేనేజర్ బస్టాండ్ ప్రయాణం ప్రాంగణ స్థలాన్ని అక్కడక్కడ కాలనీవాసులకు దారదత్తం చేయడమే కాకుండా.. ఇటీవల నిర్మించిన కాంపౌండ్‌వాల్‌కు 15 చోట్ల గ్యాప్‌లు పెట్టారు. దీంతో కాంపౌండ్ వాల్ నిర్మించి ఫలితం ఏమిటని మండల వాసులు విమర్శిస్తున్నారు. ఈ నిర్మాణంతో ప్రాంగణం దుర్గంధంతోపాటు రాత్రి వేళలో అసాంఘిక కార్యకలాపాలు, ప్రయాణికులకు భద్రత కరువవుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి ఇన్, అవుట్ ప్రధాన రహదారితో పాటు గ్రామంలోకి వెళ్లే రహదారి మాత్రమే ఉండేలా చర్యలు చేపట్టి ప్రతి ఇంటికి ఎదురుగా ఏర్పర్చిన గ్యాప్‌లు లేకుండా చూడాలని మండలవాసులు కోరుతున్నారు.

### కాంపౌండ్‌వాల్ నిర్మాణంతో ఫలితం శూన్యం



మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణం ప్రాంగణానికి గానూ కాంపౌండ్‌వాల్ నిర్మాణం చేపట్టినప్పటికీ పరిసర ప్రాంత కాలనీవాసులకు ప్రతి ఇంటికీ గేటు ఉండేలా కాంపౌండ్‌వాల్ నిర్మించడంతో మండల ప్రజలు, ఆర్టీసీ ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఇంటింటికి గండ్లు ఉండటంతో ప్రయాణ ప్రాంగణానికి అసౌకర్యమే కాకుండా దుర్గంధంతో నిండి ప్రయాణికులకు, బస్టాండ్‌లోని ఇతరాత్ర సామగ్రి, పలు కోకలలో దొంగతనాలు అయ్యే ప్రమాదం ఉంది. అందుకుగానూ కాంపౌండ్ వాల్ నిర్మాణంలో మిగిలిన గండ్లను వెంటనే పూర్తి చేసి బస్టాండ్ ఆవరణను కాపాడాలి.

- స్థానిక ఆర్టీసీ కంట్రోలర్ సాయిలు

## శనగ పంటకు తెగుళ్ల బెడద

- దిగుబడి తగ్గిందని రైతుల్లో ఆందోళన



నవతెలంగాణ-మద్నూర్

ఈ ఏడాది రబీ పంట సాగులో భాగంగా మద్నూర్ ఉమ్మడి మండలంలోని మద్నూర్, డోంగ్లి మండలాల పరిధిలో అత్యధికంగా శనగ పంటను రైతులు సాగుచేశారు. ప్రస్తుతం పంట కోతకు వచ్చింది. శనగ పంట చేను నిండా కనిపిస్తుంది. కానీ ఎండు తెగుళ్లతో పంట ఖాతా దెబ్బతిన్నది. దీంతో దిగుబడిలో సగానికి సగం తగ్గిపోవడంతో.. పెట్టుబడి అధికమవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. శనగ పంట ఎలాంటి తెగుళ్ల బెడద లేకుంటే ఎకరానికి 8 నుంచి 10 క్వింటాళ్లు రావాలి. ఈ ఏడాది ఎండు తెగుళ్ల దెబ్బకు ఖాత తక్కువగా కాయడంతో దిగుబడి తగ్గిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. శనగ పంట దిగుబడుల కోసం రైతులు నాన తంటాలు పడ్డారు. ఎన్ని మందులు పిచికారీ చేసినా పంట మాత్రం నష్టపోయామని అంటున్నారు. అత్యధికంగా దాదాపు 80 శాతం మందికి ఈ ఏడాది శనగ పంట పూర్తిగా నష్టాన్ని కలిగించడంతో పెట్టిన పెట్టుబడులకే సరిపోతాయని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.

## వేరుశనగ సాగుపై మొగ్గు

- ధర పెరగడంతో ఆసక్తి చూపుతున్న రైతులు



సాగుచేసిన వేరేశెనగ పంట

నవతెలంగాణ-జుక్కల్

జుక్కల్ మండలంలోని రైతులు వాణిజ్య పంటలైన వేరుశెనగ సాగుపై మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం మండలంలో సుమారుగా ఏడు నుంచి ఎనిమిది వందల ఎకరాలు వేరుశనగ పంట సాగు చేస్తున్నట్టు తెలుస్తోంది. గత 15 సంవత్సరాల క్రితం రైతులు వేరుశనగ పంటను జుక్కల్ మండలంలోని గ్రామాలలో రైతులు విరివిగా వేరుశనగ పండించేవారు. మధ్యకాలంలో వేరుశెనగ ధరలు లేకపోవడంతో రైతులు వేరుశనగని పండించడం తగ్గించేశారు. ఈమధ్య వేరుశనగకు ధర రూ.7000 నుంచి 8,000 వరకు రైతులు ఈ పంట సాగుకు ముందుకు వస్తున్నారు. ప్రస్తుతం పల్లీల ధర కూడా మార్కెట్లో కిలో రూ.130 పలుకుతోంది. వంటనూనె సుమారుగా 350 నుంచి 400 వరకు కేజీ ధర నాణ్యమైనది పలకడంతో రైతులు వేరుశనగ పండించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

## ఆర్యవైశ్య అధ్యక్షుడిని సన్మానించిన స్నేహితులు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త పురాం రాజమౌళిని చిన్ననాటి స్నేహితులు ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. తోటి స్నేహితులు ఒకచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న ఫార్మా యాజమాన్యాలను శిక్షించాలి

- తెలంగాణ మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండా శ్రీనివాస్
- నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక
- హాజరైన సిఐటియు జిల్లా నాయకులు




సమావేశంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

కార్మిక చట్టాలను కాలరాస్తున్న ఫార్మా యాజమాన్యాలను శిక్షించాలని తెలంగాణా మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణా మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టీఎంఎస్ఆర్‌యు) సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం కామారెడ్డిలో జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి గుండా శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ కోసం ఏర్పాటు చేయబడిన 1976 సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ చట్టాన్ని పరిరక్షించాలని, ఫారం ఏలో ఫార్మా యాజమాన్యాలు నియామకపత్రాలు ఇవ్వాలని, మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్‌కు చట్టబద్ధమైన పని విధానాలు రూపొందించాలని, కార్మిక చట్టాలను కాలరాస్తున్న ఫార్మా యాజమాన్యాలను శిక్షించాలని కోరారు. కొత్త లేబర్ కోడ్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని, అలాగే అడ్డగోలుగా పెరుగుతున్న మందుల ధరలను తగ్గించాలని, మందులు మందుల పరికరాలపై జిఎస్టిని పూర్తిగా ఎత్తివేయాలని, ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను నిషేధించాలని, ఫార్మా రంగంలో అవినీతిని అరికట్టడానికి యుసిపిఎంపి కోడ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రభుత్వ రంగ ఫార్మా వాక్సిన్ కంపెనీలను పునరుద్ధరించాలన్నారు. ఈ సమావేశంలో సభకు హాజరైన సభ్యుల నుంచి నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీ రామోజు రవీంద్రాచారి, గోష్ల ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా డి.మహేందర్‌రెడ్డి, ఎంఎ షకీల్‌పాషా, సహాయ కార్యదర్శులుగా బిఎస్ సంతోష్, ఎస్.రాజేష్, కోశాధికారిగా ఎం జస్‌రాజ్, మిగతా కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి సిఐటియు నాయకులు చంద్రశేఖర్ హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు.


## నేడు నిజామాబాద్‌కు రానున్న జైళ్ల శాఖ డీజీ



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్ర కారాగారానికి జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డా.సౌమ్య మిశ్రా రానున్నారు. నిజామాబాద్ జిల్లా జైలులో సోమవారం వివింగ్ యూనిట్ ప్రారంభానికి డిజి వస్తున్నట్లు తెలిసింది. నిజామాబాద్ జిల్లా జైలు సందర్శనతో పాటు వివింగ్ యూనిట్ ప్రారంభ వేడుకలలో జైళ్ళ శాఖ వరంగల్ రేంజ్ డిఐజి సంపత్‌తో పాటు నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సింధూశర్మలు, ఇతర అధికారులు పాల్గొననున్నారని తెలిసింది.

## త్రివేణి సంగమం.. అయ్యేనా పర్యాటకం..?



కందకుర్తి సమీపంలోని త్రివేణి సంగమం

నవతెలంగాణ-రెంజల్

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి వద్ద త్రివేణి సంగమం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే డిమాండ్ ఏండ్ల నుంచి వినిపిస్తోంది. గతంలో పలుమార్లు కందకుర్తి గోదావరి తీరాన అధికారులు సర్వేలు చేపట్టారు. త్రివేణి సంగమం ప్రత్యేకతను చరిత్రకారులు గుర్తించగా.. పర్యాటక కేంద్రానికి కావలసిన స్థలాన్ని ఉచితంగా ఇవ్వడానికి రైతులు ముందుకు వచ్చినట్టు తెలిసింది. గత ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్న సందర్భంలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అప్పట్లోనే అధికారులతో చర్చలు జరిపారు. గోదావరి, మంజీరా, హరిద్ర ఈ మూడు నదులు ఇక్కడే కలవడంతో త్రివేణి సంగమంగా రూపుదిద్దుకుంది. ఆహ్లాదకరమైనటువంటి వాతావరణం, పర్యాటక కేంద్రానికి సరిపడా స్థలమున్నప్పటికీ త్రివేణి సంగమాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ముండ్లపాదల మధ్యన గోదావరి స్నానాలను ఆచరించే భక్తులకు.. నాలుగు ప్రధాన ఘాట్‌లను ఏర్పాటు చేసి దేవాలయాలను నిర్మించారు. ఈ త్రివేణి సంగమం దక్షిణ భారతంలో ఒక ప్రత్యేక స్థానాన్ని పొందింది. ప్రతీ 12 సంవత్సరాలకోమారు పుష్కరాలు జరగడంతో వేలాది మంది భక్తులు దర్శించుకుని పుణ్యస్నానాలను ఆచరిస్తున్నారు. అయోధ్య మహారాజ్ సీతారాం త్యాగి గోదావరి తీరాన పలు ఆలయాలను నిర్మించారు. ప్రతి శుక్రవారం, ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. గతంలో కందకుర్తి గోదావరిలో అహల్యాబాయ్ రాతి శివాలయాన్ని నిర్మించగా.. ఇక్కడికి వచ్చే భక్తులు ప్రత్యేక పూజలు చేస్తారు. త్రివేణి సంగమం చెట్టు తివాచీ పరిచినట్లుగా పచ్చదనంతో కళకళలాడుతున్న ఈ స్థలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే ప్రజలు మరింత అత్యధికంగా వచ్చే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాగే గోదావరిలో బోటు సౌకర్యం కల్పిస్తే పర్యాటకుల తాకిడి పెరిగే అవకాశముంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
సోమవారం | ఫిబ్రవరి 03, 2025 | www.navatelangana.com



## పెర్కిట్‌లో గడ్డివాము దగ్ధం


దగ్ధమైన గడ్డివాము

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ 4వ వార్డులో ఆదివారం ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గడ్డివాముకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకోగా.. విషయాన్ని తెలుసుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి సకాలంలో చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. కొంతమేర నష్టం జరిగిందని బాధిత రైతు తెలిపారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సేంద్రియ ఎరువు 5 కిలోలు రూ.100కే



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరపాలక శాఖ ప్రతినిత్యం సేకరిస్తున్న చెత్తను డంపింగ్ యార్డ్‌లో సమకూర్చిన తరువాత.. ఆ చెత్తాచెదారాన్ని సేంద్రియ ఎరువుగా తయారుచేసి మున్సిపల్ శాఖ వారు ఆదాయం కోసం సేంద్రియ ఎరువుగా తయారుచేస్తున్నారు. ఒక్కో ఐదు కేజీల సంచిని 100 రూపాయలకు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు విక్రయిస్తున్నారు. ఈ సేంద్రియ ఎరువుని మొక్కలకు, పంట పొలాలకు వేసుకుంటే ఏపుగా పెరిగే అవకాశాలు ఉన్నాయని మున్సిపల్ శాఖ అధికారులు చెబుతున్నారు. నగరంలోని ప్రజలు ఇంటి వద్ద, పంట పొలాలలో పండించు పంటలకు ఈ సేంద్రియ ఎరువుని ఎక్కువ మొత్తంలోనే కొనుగోలు చేస్తున్నారని అన్నారు.

## విమాన ప్రయాణికురాలికి అత్యవసర వైద్యం అందించిన డాక్టర్ ప్రతిమరాజ్


ప్రయాణికురాలికి చికిత్స చేస్తున్న డాక్టర్ ప్రతిమారాజ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మాజీ సూపరింటెండెంట్, ప్రముఖ డాక్టర్ ప్రతిమ రాజ్ మూడు రోజుల కిందట మధ్యాహ్నం విజయవాడ నుంచి హైదరాబాద్ వెళుతున్న విమానంలో అనురాధ అనే ప్రయాణికురాలు విజయవాడ నుంచి తన స్వస్థలం అయిన హైదరాబాద్ వెళుతుంది. ప్రయాణంలో ఆమెకు గుండె పోటు వచ్చింది. దీంతో విమాన సిబ్బంది అత్యవసర వైద్యానికి అనౌన్స్ మెంట్ చేశారు. విమానంలో ఎవరైనా వైద్యులు ఉంటే, వెంటనే వచ్చి అత్యవసర వైద్య చికిత్స అందించాలని కోరారు. స్పందించిన డాక్టర్ ప్రతిమ రాజ్ అత్యవసర వైద్యం చేయడానికి ముందుకు వచ్చారు. యుద్ధ ప్రతిపాదికన సీపీఆర్ చేశారు. విమాన సిబ్బంది అందించిన మెడికల్ ఎమర్జెన్సీ కిట్, ఆక్సిజన్ పరికరాలతోపాటు తన దగ్గర ఉన్న మెడికల్ కిట్లతో వైద్యం అందించారు. అత్యవసర వైద్యానికి రోగి అనురాధ స్పందించి వెంటనే కోలుకున్నారు. శ్వాస ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందారు. తిరిగి యధా స్థితికి వచ్చారు. దీంతో రోగి బంధువులు, ప్రయాణికులు, విమాన పైలట్, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. అంతా సంతోషంతో చప్పట్లు కొట్టారు. విమానంలో ఇతర డాక్టర్లు ఉన్నప్పటికీనీ సకాలంలో స్పందించి అత్యవసర వైద్యం అందించిన డాక్టర్ ప్రతిమ రాజ్ కు రోగి అనురాధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. తన ప్రాణాలు కాపాడిన డాక్టర్ ప్రతిమ రాజ్ కు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొంది. విమాన పైలట్, సిబ్బంది, ప్రయాణికులు డాక్టర్ ప్రతిమ రాజ్ ను అభినందించి, ప్రశంసల జల్లు కురిపించారు. జీవితాంతం గుర్తుండిపోయేలా ఆమెతో ఫొటోలు దిగారు. వైద్య వృత్తికే వన్నె తెచ్చిన ప్రతిమ రాజ్ లాంటి వైద్యులు అరుదుగా ఉంటారని ప్రశంసలజల్లు కురిపించారు. దీంతో గగనతలంలో సైతం నిజామాబాద్ ఖ్యాతి ఎగిరినట్టయింది.

## ఛలో హైదరాబాద్ కరపత్రాలు, గోడ ప్రతులు ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

వేల గొంతులు లక్షల డప్పులు మహా సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చెయ్యాలని ఎం ఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలమల సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో వేల గొంతులు లక్షల డప్పులు గోడ పత్రాలు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలమల సురేష్ మాదిగ మాట్లాడుతూ.. ఈనెల 7న జరిగే వేల గొంతులు లక్షల డప్పులు మహా ప్రదర్శనను నిజామాబాదు జిల్లా కేంద్రం నుంచి వేలాదిగా డప్పులతో తరలివచ్చి విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ప్రతి గోడ పత్రిక జిల్లా లో ఉన్నా ప్రతి గ్రామానికి చేరేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మాదిగ ఉద్యోగి ఇంటికి కరపత్రం చేరేలా చూడాలని కోరారు. ప్రతి మాదిగ ఉద్యోగి లక్ష డబ్బులు వేల గొంతుల సభకు డప్పుతో బయలుదేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్, ఎంఈఎఫ్ జిల్లా కన్వీనర్ మారుతీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సీనియర్ నాయకులు మహేష్ కుమార్, సిద్దిరాములు, గంగాధర్, సాయిలు, సీతయ్య, రాములు, సహదేవ్, సాయి, భూషణ్ శ్రీనివాస్,సూరజ్ ఎమ్మార్పీఎస్ నాయకులు రొడ్డ ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి టియూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



మాట్లాడుతున్న వాలంటీర్లు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈ నెల 3 నుండి 9 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్‌లో జరిగే జాతీయ సమైక్యతా శిబిరానికి తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ఎన్ ఎస్ ఎస్ వాలంటర్లు వెళ్లినట్లు యూనివర్సిటీ సమసయ కర్త ప్రొ ఫెసర్ డాక్టర్. రవీందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కంటిన్ జెంట్ అధికారిగా భీమ్ గల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పి సుదర్శన్ వ్యవహరిస్తారని వివరించారు. ఈ శిబిరానికి ఎం శ్రీకాంత్, బి రాము (టియూ), సి హెచ్ గంగా ప్రసాద్ (జిడిసి భీమ్గల్) పి సంగీత, నిజామాబాద్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బి మానస పి జి ఎస్ డబ్ల్యు ఆర్ డి సి కామారెడ్డి, టీజీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి నిజామాబాద్ కి నిర్మల ఎంపికయ్యారు. ఈ శిబిరంలో కల్చరల్, లిటరరీ అంశాలపై పోటీలు, జాతీయ సమగ్రతపై అవగాహన కార్యక్రమాలు వికసిత్ భారత్, మై భారత్, యోగా, సామాజిక కార్యక్రమాలు, డ్రగ్స్ నిరోధించడం, అభివృద్ధి పథంలో విద్యార్థులు అదే అంశాలపై సమైక్య తరగతులు ఉంటాయని ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి వివరించారు ఈ సందర్భంగా ఎంపికైన వాలంటీర్లకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం యాదగిరిరావు ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరిలుఅభినందించారు.

## ఛలో హైదరాబాద్ విజయవంతం చేయండి


- కరపత్రాలు, గోడ ప్రతులు ఆవిష్కరణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ తక్షణమే చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న నిర్వహించ తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు పాలెపు కిషోర్ మాదిగ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని మాదిగ సంఘంలో వేల గొంతులు, లక్షల డప్పుల గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు పాలెపు కిషోర్ మాదిగ, మాజీ ఎంపిటిసి మైలారం సుధాకర్ మాదిగ మాట్లాడుతూ.. ఈనెల 7ను జరిగే వేల గొంతులు, లక్షల డప్పులు మహా ప్రదర్శనను కమ్మర్ పల్లి మండలం నుంచి వేలాదిగా డప్పులతో వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి మాదిగ ఇంటికి కరపత్రం చేరేలా చూడాలని మాదిగ సంఘ సభ్యులను కోరారు. కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కోశాధికారి పోడేటి ధర్మయ్య, పత్రి శ్రావణ్, మైలారం రాజేందర్, కొంటి కంటి నరేందర్, మైలారం బాలు, మారుతి, క్రాంతి, మహేష్, బాలయ్య, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# నిశ్శబ్ద మహమ్మారి

- అప్రమత్తతే శ్రీరామరక్ష
- రేపు ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం




నవతెలంగాణ-ఆర్మూర్

క్యాన్సర్ సోకితే కథ కంచికే అనుకుంటాం. కానీ తగినంత అప్రమత్తతో వ్యాధిని ముందుగానే కనిపెట్టగలిగితే క్యాన్సర్ నుండి రక్షణ పొందడం సాధ్యమే ...అంతేకాదు అందుబాటులో ఉన్న తాజా వ్యాధి నిర్ధారణ పరీక్షలు సమర్థమైన చికిత్సలతో ఈ వ్యాధి మీద పోరాటంలో పైచేయి సాధించవచ్చు అంటున్నారు వైద్యులు. క్యాన్సర్ వ్యాధి,ాటిలోని రకాలు ,లక్షణాలు, నివారణ చర్యల గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ ప్రత్యేక కథనం...

**క్యాన్సర్ ...మొదటి దశలో ఉందా ?**

క్యాన్సర్ సోకుతుందని భయం ఉన్నవాళ్ల శరీరాన్ని అంతా స్కానింగ్ చేయమని వైద్యులను అడుగుతూ ఉంటారు. శరీరంలో దాగి ఉన్న వ్యాధిని కనిపెట్టి దాని అంతం చూడాలని తాపత్రయం వాళ్లది. కానీ ఒకే ఒక పరీక్షతో అన్ని రకాల క్యాన్సర్ కణాలను కనిపెట్టడం సాధ్యం కాదు.. అలాంటి పరీక్షలు ఏమైనా అందుబాటులో ఉన్నప్పటికీ వాటితో కచ్చితంగా కన్సర్ కణాలను కనిపెట్టవచ్చని శాస్త్రీయంగా నిర్ధారణ కాలేదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. రక్తంలో ప్రయాణించే ట్యూమర్ సెల్స్‌ను కనిపెట్టే పరీక్ష కూడా కొత్తగా ప్రచారంలోకి వచ్చింది. కానీ ఇది అప్పటికే సోకిన క్యాన్సర్‌ను కనిపెట్టగలుగుతుంది తప్ప సోకే అవకాశాలను కనిపెట్టలేదు. కాబట్టి ముందు నుంచి అనుసరిస్తున్న క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలనే అనుసరించడం ఉత్తమం. రొమ్ము క్యాన్సర్ ను స్వీయ పరీక్షలతోనే ముందుగానే కని పెట్టేవచ్చు. గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పాప్‌స్మియర్ క్లినికల్ ఎగ్జామినేషన్‌తో, పెద్దపేగు క్యాన్సర్ ను మిషన్ ఫర్ హక్కు ల్ట్ బ్లడ్ పరీక్షతో లంగ్ క్యాన్సర్‌ను ఎక్స్‌తో స్మోకర్ల, లంగ్ క్యాన్సర్ సిటీ స్కాన్‌తో ప్రారంభ దశలోనే కనిపెట్టి వీలుంది. క్యాన్సర్ చికిత్సలన్ని ఒకేలా ఉండవు. ప్రారంభ దశలో ఉన్న వేరు వేరు క్యాన్సర్లకు అందించే చికిత్స విధానాలు కూడా వేరువేరుగా ఉంటాయి. తొలి దశ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌కు సర్జరీ ఒకటే సరిపోతుంది. తదనంతరం కీమోథెరపీ , రేడియేషన్ రేడియేషన్ అవసరం ఉండదు. అలాగే ప్రారంభ దశలో ఉన్న రొమ్ము క్యాన్సర్కు సర్జరీతో పాటు కీమోథెరపీ కూడా అవసరం పడుతుంది. తొలి దశలో ఉన్న లంగ్ క్యాన్సర్‌కు కూడా సర్జరీ ఒక్కటే సరిపోతుంది. తొలి దశలో ఉన్న గ్యాస్ట్రిక్స్ క్యాన్సర్ విరేచనం పేగు క్యాన్సర్‌కు కూడా సర్జరీ ఒకటి సరిపోతుంది. తదనంతరం కీమోథెరపీ, రేడియేషన్ అవసరత ఉండదు. అలాగే ప్రారంభ దశలో ఉన్న రొమ్ము క్యాన్సర్‌కు సర్జరీ తో పాటు కీమో తెరపి కూడా అవసరం పడుతుంది తొలి దశలో ఉన్న లంగ్ క్యాన్సర్ కు సర్జరీ ఒకటే సరిపోతుంది. తొలి దశలో ఉన్న గ్యాస్ట్రిక్ క్యాన్సర్, విరేచనం, పేగు క్యాన్సర్లకు కూడా సర్జరీ ఒక్కటే సరిపోతుంది. కీమోతెరపి రేడియేషన్ అవసరం ఉండదు . ఇలా చికిత్స తీసుకున్న తర్వాత అవసరాన్ని బట్టి కొన్ని రకాల క్యాన్సర్లకు కొంతకాలం పాటు మందులు వాడుకోవలసి ఉంటుంది. ఇలా తొలి దశలోనే క్యాన్సర్లు గుర్తించి తగిన చికిత్సలు తీసుకోగలిగితే క్యాన్సర్ వ్యాధి నుంచి శాశ్వతంగా బయటపడవచ్చు..

**కొన్ని సంవత్సరాల నుండి...**

దేశంలోని గత కొన్ని సంవత్సరాల నుండి 42.88 లక్షల మంది క్యాన్సర్ బారిన పడ్డారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ కౌన్సిల్స్ ఫర్ రిజిస్ట్రీలో పొందపరచిన వివరాల ప్రకారం దేశవ్యాప్తంగా 2020లో 13,92,179 కేసులు నమోదు కాగా 2021లో 14,26,4 47 కేసులు, 2022లో 14 ,61 ,427 కేసులు నమోదయ్యాయి. కేసుల మరణాల్లో ఉత్తర ప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా, అత్యల్పంగా లక్షద్వీప్‌లో 28 కేసులు నమోదయ్యాయి.

**క్యాన్సర్ రాకుండా...**

మద్యపానం, ధూమపానం క్యాన్సర్ కారకాలు కాబట్టి వీటికి దూరంగా ఉండాలి. వ్యాయామాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి వీలైనంత వరకు వాతావరణ కాలుష్యం నుంచి జాగ్రత్తలు తీసుకోవాలి. కృత్రిమ రంగులు, నిల్వ పదార్థాలు ఉపయోగించనివి ఆహార పదార్థాలను ఎంచుకోవాలి. తల్లులు పిల్లలకు పాలివ్వడం ద్వారా రొమ్ము క్యాన్సర్ ముప్పు నుంచి తప్పించుకోవచ్చు. హైపటైటిస్ సి, హెచ్‌పివి వ్యాక్సిన్లతో కాలేయ, సర్వైకిల్ క్యాన్సర్ల నుంచి రక్షణ పొందవచ్చు. కుటుంబ చరిత్రలో క్యాన్సర్ ఆనవాళ్లు జెనెటిక్ టెస్టింగ్‌తో క్యాన్సర్ ను ముందుగానే పసిగట్టి తగు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు అంటున్నారు.

**చికిత్స తదనంతర జాగ్రత్తలు...**

క్యాన్సర్ వ్యాధి ప్రభావానికి వైద్యులు చికిత్సను అందిం చగలుగుతారు. అంతే తప్ప క్యాన్సర్ కారకానికి కాదు. ధూమపానంతో ఓరల్ క్యాన్సర్‌కు గురై కోలుకున్న వాళ్ల తర్వాత జరదా తింటే వాళ్ళ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన చందాగా మారుతుంది. కాబట్టి క్యాన్సర్ నుంచి కోలుకున్న తర్వాత సదరు క్యాన్సర్ కారకానికి దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి. లేదంటే క్యాన్సర్ నుంచి కోలుకున్న ఆరు నెలల వ్యవధిలో రెండోసారి కసిగా దాడి చేస్తుంది. బరువు పెరగకుండా రెడీమేడ్ మసాలాలు మానేయాలని వైద్యులు చెబుతున్నారు.

**ఉమ్మడి జిల్లాల్లో...**

ఉమ్మడి జిల్లాలోని పలు ఆస్పత్రుల్లో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలతో పాటు నిర్ధారణ పరీక్షలు సైతం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని మాధవ్ నగర్ ఇందూర్ క్యాన్సర్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలు చేయించుకుని క్యాన్సర్‌ను జయించిన వారిని గతంలో పనిచేసిన జి జి హెచ్ సూపరింటెండెంట్ ప్రతీమరాజు, ఆస్పత్రి యాజమాన్యం సత్కరించారు. కామారెడ్డి జిల్లాలోని బిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సైతం స్వస్థరా క్యాన్సర్ కేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 30 సంవత్సరాలు దాటిన మహిళలకు ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

**ఉమ్మడి జిల్లా ప్రజల్లో ఆశలు రేకెత్తించిన బడ్జెట్...**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శనివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో జిల్లా ఆస్పత్రులలో క్యాన్సర్ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే సంవత్సరం నుండి సంవత్సరానికి 10వేల చొప్పున వైద్య సీట్లను పెంచేందుకు కేంద్రం సిద్ధం అయింది.. క్యాన్సర్ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేస్తే హైదరాబాద్‌కు వెళ్లాల్సిన భారం తగ్గుతుంది. స్థానికంగా ఏర్పాటు చేస్తే పేద రోగులకు ప్రయోజనకరంగా సైతం ఉంటుంది.

### తొలి దశలోనే గుర్తించాలి



మనం తీసుకునే ఆహారం పాటించే జీవన విధానంలో భాగంగా మనకు తెలియకుండానే చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయి. దీంతో వ్యాధుల బారిన పడుతున్నారు. క్యాన్సర్ ను తొలిదశలోనే గుర్తిస్తే ప్రాణాపాయం తప్పుతుంది.

వై. శ్రావణ్ రెడ్డి, ఎస్‌విఆర్ స్కాన్ సెంటర్, ఆర్మూర్.

### మనోధైర్యాన్ని పెంచేలా నడుచుకోవాలి



క్యాన్సర్ బారిన పడిన కుటుంబ సభ్యులు బంధువులు రోగులతో నెగిటివ్ గా మాట్లాడకూడదు. కుటుంబ సభ్యులు రోగుల మనోధైర్యాన్ని పెంచేలా నడుచుకోవాలి.

డాక్టర్ రమేష్, డిప్యూటీ డీఎంహెచ్వో , ఆర్మూర్.

# ఆదర్శ కమ్యూనిస్టు కర్నాటి యాదగిరి

సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసిన కామ్రేడ్ యాదగిరి అంత్యక్రియలు ఆదివారం జరిగాయి. ముందుగా పార్టీ కార్యాలయం ఎన్ఆర్ భవన్ కోటగల్లి వద్ద పార్టీ శ్రేణులు, వివిధ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ కేజీ రామచంద్రరావు, కామ్రేడ్ కే.రమ మాట్లాడుతూ... సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) సీనియర్ నాయకుడు, 40 సంవత్సరాల పాటు రాష్ట్ర కమిటీ సభ్యులుగా, నిజామాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ కర్నాటి యాదగిరి మరణించడం పార్టీకే కాకుండా, పీడిత ప్రజలకు తీరని లోటన్నారు. 1969 లో సాంఘిక సంక్షేమ శాఖ లో ఎల్డిసిగా ఉద్యోగం చేస్తూ కామ్రేడ్ డీవీ కృష్ణ , దాసు గార్ల స్ఫూర్తితో ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీ బాధ్యతలను స్వీకరంచారన్నారు. అనేక నిర్బంధాలను, ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితాన్ని ఎదుర్కొన్నారన్నారు. యాదగిరి కళ్ళను లయన్స్ క్లబ్ వారికి అందించడం, శరీరాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం, నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అప్పగించడం అత్యంత ఆదర్శనీయమన్నారు. యాదగిరన్న కుటుంబ సభ్యులకు సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.



ర్యాలీలో మాట్లాడుతున్న నాయకులు

కామ్రేడ్ యాదగిరి కి నివాళి అర్పించడం అంటే, ఆయన నమ్మిన విప్లవ, ప్రజాపంథా రాజకీయాలను ఎత్తిపట్టడమేనన్నారు. అనంతరం యాదగిరి పార్థివ దేహాన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీ వరకు విప్లవ నినాదాలతో అంతిమయాత్ర నిర్వహించారు. వైద్య విద్యార్థుల పరిశోధన కోసం యాదగిరి భౌతిక కాయాన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అప్పగించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే.సూర్యం, వి.ప్రభాకర్, ఎం.హన్మేశ్, న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, ప్రొ.లింబాద్రి, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ సూరి, నర్రా రామారావు, కోటపాటి నరసింహా నాయుడు, వేణుగోపాల్, కాకతీయ రజనీకాంత్, ఏఎస్ పోశెట్టి, భక్తవత్సలం, మీసాల సుధాకర్, సాంబన్న, మాస్ లైన్ పార్టీ ప్రజాసంఘాలు నరేందర్, రామకృష్ణ వెంకన్న, దేవరాం, రాజేశ్వర్, సుధాకర్, సాయన్న గంగన్న, ముత్తెన్న, మల్లేష్, సురేష్, కిషన్, మురళి, రమేష్, సత్తెక్క. వివిధ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బడ్జెట్ పై కాంగ్రెస్ నాయకుల మతిలేని మాటలు

- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పై కాంగ్రెస్ నాయకులు మతిలేని మాటలు మాట్లాడుతున్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పైన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. 2047 నాటికి వికసిత్ భారత్ కల సాకారానికి ముందడుగే ఈ బడ్జెట్ అన్నారు, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం, పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా,అన్ని రాష్ట్రాల మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా బడ్జెట్ ను రూపొందించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మధ్యతరగతి ఉద్యోగులకు వ్యక్తిగత పన్ను చెల్లింపులో 12.75 లక్షల వరకు మినహాయింపు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. సూక్ష్మ, చిన్న తరహా, పరిశ్రమల ద్వారా మహిళా సాధికారతకు ప్రస్తుతంకోటికి పైగా ఎంఎస్ఎంఈల ద్వారా 7.5 కోట్ల మందికి పైగ ఉపాధి పొందుతున్నారని, వచ్చే ఐదు ఏళ్లలో 1.5 లక్షల కోట్లకు పైగ రుణ సహాయం అందనుందని తెలిపారు. సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల పరిమితి ఐదు కోట్ల నుండి పది కోట్లకు పెంచారని, స్టార్టప్‌లకు పది కోట్ల నుండి ఇరవై కోట్లకు పరిమితి పెంచారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా తక్కువ వడ్డీకే ఇచ్చే రుణ సదుపాయం 3 లక్షల నుండి 5 లక్షల వరకు పెంచడం జరిగిందని దీని ద్వారా 7.7 కోట్ల రైతులకు లబ్ధి చేకూరనున్నట్లు తెలిపారు. పత్తి ఉత్పత్తిని పెంచడానికి ప్రత్యేక మిషన్ ఏర్పాటుతో పాటు చిరు ధాన్యాల స్వయం సమృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 50 వేల అటల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయడంతో పాటు విద్య రుణాలు తీసుకున్న వారికి 10 లక్షల వరకు టిసిఎస్ (టాక్స్ కలెక్షన్ ఎట్ సోర్స్) ను తొలగించిందన్నారు. వైద్య రంగంలో రాబోయే 5 ఏళ్లలో 75 వేల మెడికల్ సీట్ల అందుబాటులో తీసుకొస్తామని చెప్పారని, దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో క్యాన్సర్ చికిత్సకు డేకేర్ కేంద్రాలను ఏర్పాటుకు కేంద్రం పూనుకుందని తెలిపారు. చేతివృత్తుల రంగాలైన బొమ్మల తయారీ రంగాన్ని ప్రోత్సాహిస్తూ నైపుణ్యం కలిగిన బొమ్మల తయారీ పెంపొందిస్తూ ప్రపంచంలో అతిపెద్ద బొమ్మల తయారీ దేశంగా తయారు చేసే లక్ష్యం దిశగా అడుగులు వేస్తుందన్నారు. చెప్పుల తయారీకి సంబంధించి యంత్రాలు, తోళ్ల రహిత చెప్పుల తయారీకి చర్యలు తీసుకోవడం ద్వారా 22 లక్షల మంది ఉపాధి పొందే అవకాశం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఒక కోటి గిగ్ వర్కర్లకు ఆరోగ్య భీమా వర్తించేలా పథకం తీసుకురావడం జరిగిందన్నారు. అన్ని రాష్ట్రాల మౌలిక సదుపాయాలకు లక్షన్నర కోట్లు వడ్డీ రహిత రుణాలు అందించనున్నామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కేంద్రాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకొని మతిలేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి కమిషన్లకు ఎగబడి దోచుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇస్తది కాని దోచుకోవడానికి, దాచుకోవడానికి నిధులు ఇవ్వదని ఏద్దేవా చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ,మండల అధ్యక్షులు నాగరాజు, బీజేపీ నాయకులు మల్లేష్ గుప్తా, నాయకులు ఆనంద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమికి సంసిద్ధమైన పాఠశాలలు

- ఎమ్మెల్యేకు ఆహ్వానం


ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం నేడు వసంత పంచమి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో వసంత పంచమి వేడుకలకు హాజరుకావాలని కోరుతూ ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి అమ్మవారి సేవకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. నేడు జరిగే వసంత పంచమి వేడుకలను భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

**వసంత పంచమికి సంసిద్ధమైన పాఠశాలలు..**

పట్టణంలోని పలు పాఠశాలలు వసంత పంచమి (శ్రీ పంచమి) ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యాయి. పట్టణంలోని లిల్లీపుట్, విద్య హై స్కూల్, శ్రీ భాషిత, ఆత్రేయ, జెంటిల్ కిడ్స్, కృష్ణవేణి, బ్రిలియంట్ గ్రామర్, శ్రీ చంద్ర, బ్లూ బర్డ్స్, మామిడిపల్లి నలంద హైస్కూల్ , సెయింట్ పాల్, పెర్కిట్ కాంతి హై స్కూల్, భరత్ చంద్ర, తదితర పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో పాటు చదువులో ముందు ఉంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

## మొక్కులు తీర్చుకున్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ గ్రామంలోని స్వయంభు శిలా తీర్థ వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో నాగర్ కర్నూ ల్ ఎమ్మెల్యే కుచకుల్లా రాజేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులు తీర్చుకున్నారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం దొన్కల్ గ్రామం ఎమ్మెల్యే అత్తవారి ఇల్లు. ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆయన భార్య శిలా తీర్థ వెంకటేశ్వర స్వామిని మొక్కుకున్నారు. ఎమ్మెల్యే సతీ మణి వారి కుటుంబ సభ్యులు, మిత్రులు ఎమ్మెల్యేగా గెలి చిన తర్వాత ఆదివారం మొక్కు చెల్లించుకోవడానికి శిలా తీర్థ వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి వారి మిత్రులు సతీ సమేతంగా వచ్చి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కొలి ప్యాక్ సింగిల్ విండో చైర్మన్ కట్ పెల్లి నర్సారెడ్డి, ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనుక రవి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యేను ఆహ్వానించి దర్శనం చేయించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాయి రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్



**నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)**

ఎల్లారెడ్డి మండలంలోని బిక్కనూరు గ్రామానికి చెందిన దుంపల గోపాల్ కుమార్తె వివాహం రత్నపూర్ గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్‌రెడ్డి, భిక్కనూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్, ఈశ్వర్‌గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్‌కు మరమ్మతులు



**నవతెలంగాణ-భిక్కనూర్**

నీటి సమస్య పరిష్కారానికి మండలంలోని కంచర్ల గ్రామంలో నీటి పైప్‌లైన్ మరమ్మతులు పంచాయతీ సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి స్వప్న మాట్లాడుతూ.. గ్రామంలో మిషన్ భగీరథ ఇంటర్నల్ పైప్‌లైన్ లీకేజీ కారణంగా నీరు వృథా పోతుందని సమస్యను గుర్తించి ఆదివారం మరమ్మతు పనులు చేపట్టినట్టు తెలిపారు. గ్రామంలో నీటి సమస్య ఉంటే గ్రామపంచాయతీలో తెలియజేయాలని గ్రామస్తులకు సూచించారు.

## 'లక్ష డప్పులు.. వేల గొంతుకలు'

# కార్యక్రమానికి తరలిరావాలి

- **ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న**

**నవతెలంగాణ-విలేకరుల బృందం**

**తాడ్వాయి :** హైదరాబాద్‌లో చేపట్టే లక్ష డప్పులు.. వేల గొంతుకలు కార్యక్రమానికి మండల మాదిగలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మాదిగ సంఘ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 7న ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పెద్ద ఎత్తున హైదరాబాదులో జరిగే కార్యక్రమం మందకృష్ణ మాదిగ, రమేష్ కుమార్ మాదిగల ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగల సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.బాగయ్య, గ్రామం మాదిగ సంఘం నాయకులు బి.సుధాకర్, పి.రాజలింగం, ఎం.రాము, నర్సింలు, మెట్టు రామచంద్రం, సత్యం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

**ఎడపల్లి :** ఈ నెల 7న హైదరాబాద్‌లోని నడిబొడ్డులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆయన నాయకత్వంలో సాంస్కృతిక లక్ష డబ్బులు.. వేల గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి లసింగారి భూమయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులకు, యువకులకు ఆదివారం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పిల్లనగ్రోవి సావిత్రి, యువజన సంఘం అధ్యక్షులు మేతరి గంగాధర్, నాగభూషన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయి: మాట్లాడుతున్న నాయకులు



బోధన్‌లో...

**బోధన్ :** ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లో భారీ ఎత్తున నిర్వహిస్తున్న లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం పోస్టర్లను ఆదివారం సాలూర మండల కేంద్రంలోని దండోరా సంఘంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాలూర మండల అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధనకై తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానం పట్ల నిరసిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహిస్తున్న లక్ష డప్పులు - వేయి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది మందితో తలపెడుతున్న ఈ భారీ సాంస్కృతిక ఉద్యమాన్ని ప్రతి ఇంటి నుంచి మాదిగలు డప్పులతో తరలివచ్చి ప్రపంచానికి మన ఆవేదన చాటి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు లింబూరి లక్ష్మణ్, గ్రామ అధ్యక్షులు సుభాష్, కార్యదర్శి రవి, చంటి, రాజు, మొండూరి లక్ష్మయ్య, లింబయ్య, సాయిలు, మహిళలు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం



శ్యామల (ఫైల్)

**నవతెలంగాణ-రామారెడ్డి**

వివాహిత అదృశ్యమైంది. ఈ ఘటన మండలంలోని ఉప్పల్‌వాయి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చాకలి శ్యామల (41) గత 40 రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లింది. తిరిగి రాలేదు. దీంతో కూతురు రజిత ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపు తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. మహిళకు మతిస్థిమితం లేదని తెలిపారు.

## అధికార పార్టీ ఎమ్మెల్సీ క్యాండిడేట్‌ను ఓడించండి

- **గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి బీఎన్‌రావు**

**నవతెలంగాణ-కామారెడ్డి**

అధికార పార్టీ ఎమ్మెల్సీ క్యాండిడేట్‌ను ఓడించాలని నిజామాబాద్, కరీంనగర్, మెదక్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి బిఎన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ విద్యకు వ్యతిరేకమని చెప్పిన ముఖ్యమంత్రి కార్పొరేట్ విద్యా సంస్థ అధినేతకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి టికెట్ ఇచ్చారని పేర్కొన్నారు. సిఎం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని మరొక సారి నిరూపించుకున్నారని తెలిపారు. కార్పోరేట్ విద్యా సంస్థ అధినేత డబ్బులకు అమ్ముడు పోయిన కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలని, అది జరగాలంటే డబ్బులు పెట్టి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కొన్న ఎమ్మెల్సీ అభ్యర్థిని పట్టభద్రులందరూ కలిసి ఓడించాలని సూచించారు.

## గంగమ్మ ఉత్సవాలకు ఆహ్వాన పత్రిక



ఆహ్వాన పత్రికను అందజేస్తున్న పలువురు

**నవతెలంగాణ-రామారెడ్డి**

మండలంలోని రెడ్డిపేట గ్రామంలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో గంగమ్మ ఆలయ ప్రారంభోత్సవంతో పాటు, ఉత్సవాలు నిర్వహించనున్నందున రెడ్డిపేట గంగపుత్ర సంఘం సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డికి ఆదివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు చంద్రబాబు, గణేష్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్స్‌ల సమస్యలు పరిష్కరిస్తాం

- **ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి

**నవతెలంగాణ-కామారెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యుత్ ఆర్టిజన్స్ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం ప్రగతిభవన్‌లో ఎస్సీ, ఎస్టీ 2025 నూతన డైరీని ఆవిష్కరించారు. అనంతరం విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పక్షాన ఎల్లవేళలా నిలబడుతుందని, ప్రజాపాలన దిశగా అడుగులు వేస్తుందని, ప్రతి ఒక్కరికీ సమన్యాయం చేయాలన్న దృక్పథంతో ప్రభుత్వం ఉందన్నారు. విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలను పూర్తిగా తొలగించే కసరత్తు జరుగుతోందని ఈ సందర్భంగా తమకు ఆయన హామీ ఇచ్చారని ఆర్టిజన్స్‌లు తెలిపారు. ఈ డైరీ ఆవిష్కరణలో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా నాయకులు, ఆర్టిజన్ సీనియర్ జిల్లా అడ్వైజర్, నాంపల్లి, బాలనర్సు, బాలేశం, రాజేందర్, రాజమల్లయ్య, నరసింహులు, ప్రవీణ్, కార్మికులు పాల్గొన్నారు.

## నల్ల మడుగు పెద్ద తండాలో సేవాలాల్ జగదాంబ విగ్రహ ప్రతిష్టాపన

**నవతెలంగాణ-లింగంపేట్**

మండలంలోని నల్లమడుగు పెద్దతండాలో ఆదివారం గిరిజనుల ఆరాధ్య దైవమైన జగదాంబ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వానంద సరస్వతి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## గంగమ్మ ఆలయంలో కొనసాగుతున్న ఉత్సవాలు

**నవతెలంగాణ-ఎడపల్లి**

మండల కేంద్రంలోని పులిచెరువు గట్టుపై గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గంగాదేవి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఆదివారం నిర్వహించారు. ఉదయం స్థానిక గంగపుత్ర సంఘం పెద్దలతో పాటు మహిళలు, యువకులు, చిన్నారులు, గ్రామపెద్దలు అమ్మవారి గుడికి చేరుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా అవహేత దేవతార్చన, వాహనము, సామూహిక హోవనము, ధ్యానపల పుష్ప శయ్యాధిహోసం, అవహేత దేవతార్చన, తీర్థప్రసాద వితరణతో పాటు ఆలయంలో ప్రత్యేక యజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు.

## మానసికోల్లాసం కోసం శిక్షణకు వెళ్తున్నాం

**నవతెలంగాణ-తాడ్వాయి**

మానసికొల్లాసం యోగా శిక్షణకు వెళ్తున్నామని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబీర్ శ్యాంరావు తెలిపారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలోని ఫ్రొబెల్స్ పాఠశాలలో పతాంజలి యోగా పిట్ కేంద్రీయ కార్య నిర్వహకులు డాక్టర్ పరమార్థ దేవ్ ఇచ్చే శిక్షణలో గత రెండు రోజుల నుంచి సమాజంలో ఒడిదొడుకుల మధ్య ఉన్న జీవనం ప్రశాంతంగా గడపాలని ఉద్దేశంతో శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఈ శిక్షణ సోమవారంతో ముగుస్తుందన్నారు. ఈ శిక్షణకు నల్లవెల్లి గంగారెడ్డి, రాజేందర్‌రావు, బసనపల్లి జనార్ధన్‌రెడ్డి, లింగంపేట్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ తప్పదు

- **పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు అంబీరు మనోహర్‌రావు**

**నవతెలంగాణ-తాడ్వాయి**

ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని తెలంగాణ టీఎస్ పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్‌రావు అన్నారు. ఆయన ఆదివారం దేమికలాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరిశెట్టి సులోచన రమేష్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పలు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన సేవలందించి తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో సోదర భావంతో ఉన్న ప్రధానోపాధ్యాయులు రమేష్ సేవలు మరువలేనివని అన్నారు. జిల్లాస్థాయి అధికారుల నుంచి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారని గుర్తు చేశారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సైతం అత్యంత శ్రద్ధతో చేపట్టి పలుమార్లు ప్రశంసలు అందుకున్నారని గుర్తుచేశారు. ఉద్యోగ విరమణకు వచ్చే అవసరాలు సత్వరమే వచ్చేలా ప్రభుత్వంతో చర్చిస్తామని పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి అన్నారు. అనంతరం గౌరిశెట్టి సులోచన రమేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజు, మండల విద్యాశాఖ అధికారి రామస్వామి, ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, గంగాకిషన్, పుట్ట శ్రీనివాస్‌రెడ్డి, సంఘంగౌడ్, జూలూరు శ్రీనివాస్, గిర్మబాయ్, కుశాల్కర్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పలువురు

# ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ-ఎడపల్లి**

మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి లసింగారి భూమయ్య ఆధ్వర్యంలో ఎడపల్లి మండల ఎంఆర్పిఎస్ నూతన కంపెనీ ఎన్నుకున్నట్లు లాఫింగ్ గారి భూమయ్య తెలిపారు. అధ్యక్షులుగా ఎర్రోళ్ల మారుతి, ఉపాధ్యక్షులుగా పోతనపల్లి ప్రకాష్, ఎర్రోళ్ల పోశెట్టి, ప్రధాన కార్యదర్శిగా పెరవల్లి నాగభూషణ్, తాడెం అబ్బయ్య, సహాయ కార్యదర్శిగా కొండ్ర పాండు, పిల్లనాగోయి సాయికుమార్, కోశాధికారిగా కాశిగొల్ల మల్లయ్య, ప్రచార కార్యదర్శి:- బెక్కం భాస్కర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో లక్షల డప్పులు వేల గొంతుకల సాంస్కృతిక ప్రదర్శన గోడప్రతులను ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని అన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఈనెల 7న హైదరాబాద్ నగరంలో ట్యాంక్ బండ్‌పై నిర్వహించే లక్షల డప్పులు వేల గొంతుకల సాంస్కృతిక మహా ప్రదర్శన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరగబోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య, మహిళ సంఘం జాతీయ నాయకురాలు యమునా, జిల్లా నాయకురాలు సుధ, సావిత్రి, ఒడ్డిగారి గంగామణి, పిల్లనగోయిల రమేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## తమ సమస్యలు పరిష్కరించాలి

- **క్షేత్ర సహాయకులు**



వినతిపత్రం అందజేత

**నవతెలంగాణ-రెంజల్**

మండలంలోని ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆదివారం ఎంపీడీవో వెంకటేష్ యాదవ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా క్షేత్ర సహాయకులకు వేతనాలు ఇవ్వకపోవడంతో తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని క్షేత్ర సహాయకులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కొంతమంది క్షేత్ర సహాయకులు తమ కుటుంబ పోషణ కోసం వ్యవసాయ కూలీగా మారి పంట పొలాల్లో పనులు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రతినెలా వేతనాలు ఎలా చెల్లిస్తున్నారో అలాగే తమ వేతనాలు వెంటనే విడుదల చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎంపీవో రఫీ హైమద్, క్షేత్ర సహాయకులు మధు, సాయిలు, ఉల్లి శోభన్, యాదగిరి, శంకర్, గోపి, హర్షత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్టలో పాల్గొన్న వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి

**నవతెలంగాణ-సదాశివనగర్**



మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయ ప్రారంభోత్సవం, అదేవిధంగా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి మూల విరాట్ స్పర్శదర్శనం చేసుకున్న అనంతరం వేద పండితుల సమక్షంలో ఆలయ ప్రధాన అర్చకులు శాలువాతో సన్మానించి దీవించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణంలో భాగంగా తనవంతుగా రూ.2,18,000 విరాళం అందజేసినట్టు తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**నవతెలంగాణ-రెంజల్**

మండలంలోని బోర్గాం గ్రామపంచాయతీ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చీరడి రవి, బోధన్ నియోజకవర్గం అసెంబ్లీ యూత్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్ సీఎం సహాయనిధి చెక్కును ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల వైద్య సహాయం నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి సహాయ సహకారాలతో అందించిన ఈ ఆర్థిక సాయం ఎంతో మంది నిరుపేదలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గైన కిరణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చీరడ్డి రవి, ఉపాధ్యక్షులు సిద్ధ సాయిలు, నీరడి సంజీవ్, దూపల్లి హనుమన్లు, మద్దెల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజు మండల కమిటీ సమావేశం



మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

**నవతెలంగాణ-పొతంగల్**

మండల కేంద్రంలో ముదిరాజ్ మహసభ జిల్లా అధ్య క్షుడు కరాట రమేశ్ ఆధ్వర్యంలో గ్రామాల వారీగా అడ్‌హ క్ కమిటీలను ఆదివారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిది:గా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ముదిరాజులు ఐక్యం గా ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షు డు కిరణ్, ఉపాధ్యక్షుడు గంగాధర్, పోతంగల్ మండల అధ్యక్షుడు శంకర్, ఉత్తం తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు పాటించాలి

- **ఎస్సై పుష్ప రాజ్**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**నవతెలంగాణ-రాజంపేట్(భిక్కనూర్)**

సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు పాటించాలని రాజంపేట్ ఎస్సై పుష్ప రాజ్ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. రాజంపేట్ పట్టణ కేంద్రంలో ప్రజలకు సైబర్ మోసాల బారిన పడకుండా ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు. రాజంపేట్‌లో ఓ వ్యక్తికి రెండు లక్షల రూపాయల సైబర్ మోసం జరిగినట్లు ఇతరులు కూడా సైబర్ మోసాల బారిన పడకుండా అపరిచితులకు ఎలాంటి ఓటీపీలు చెప్పకూడదని, అనవసరమైన వెబ్ సైట్లు, లింకులు ఓపెన్ చేయకూడదని సూచించారు.

**మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవు..**

మద్యం సేవించి వాహనం నడిపితే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. శనివారం రాత్రి రాజంపేట్ మండలంలో మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఇద్దరు వ్యక్తులకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాను విధించినట్టు పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలన్నారు. సీటు బెల్టు, హెల్మెట్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు.

## నల్లపోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న పలువురు

**నవతెలంగాణ-ఎడపల్లి**

మండల కేంద్రం లోని నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, సహకార సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డి, జెడ్పి ఉపాధ్యక్షురాలు రజిత, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి బొబ్బిలి శ్రీనివాస్ దంపతులు సోమవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు జనగాం మోహన్, బంజకామప్ప, ఆత్మేల శ్రీనివాస్, ఆనంద్‌రెడ్డి, నాగేష్, పురోహితులు మహేష్ జోషి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

**నవతెలంగాణ-జక్రాన్‌పల్లి**



మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల నుంచి ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశంతో గ్రామానికి చెందిన సుమారు 6గురికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందజేసినట్టు నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్ ఆదివారం తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి సర్పంచ్ ఎక్స్ ఎంపీటీసీ కాట్‌పల్లి నర్సారెడ్డి, రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సొప్పరి వినోద్, సైకిల్ టెక్స్ అక్బర్, డిస్‌రాజు, జీతేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయ అవినీతిపై విచారణ

- సీఎం కార్యాలయానికి ఫిర్యాదు
- అధికారులు, ప్రజాప్రతినిధుల్లో గుబులు

**నవతెలంగాణ-ఆర్మూర్**

మున్సిపల్‌లో విలీనమైన పెర్కిట్, మామిడిపల్లి దినదిన అభివృద్ధి చెందుతూ వచ్చింది. కాగా మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అవినీతి పనులపై విచారణ ప్రారంభం కావడం అధికారుల్లో గుబులు రేకెత్తిస్తుంది. గత బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవి నరసింహారెడ్డి మున్సిపల్‌లో జరుగుతున్న అవినీతి పనులు, అక్రమాలపై సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మున్సిపల్ ప్రత్యేక అధికారి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్‌కు ఆదేశాలు వచ్చాయి. కొన్ని సంవత్సరాల నుండి మున్సిపల్ కార్యాలయంలో అక్రమంగా ఇంటి నెంబర్ల కేటాయింపులు, చెత్త సేకరణకు పనికిరాని ఆటోల కొనుగోలు, ఇతర అవినీతి పనులపై ఇతర కార్యక్రమాలపై విచారణ చేపట్టాలని ఆదేశాలు వచ్చాయి. దీంతో మున్సిపల్‌లో పూర్తిస్థాయిలో విచారణ జరిపి తనకు నివేదిక అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, మున్సిపల్ కమిషనర్ రాజును ఆదేశించారు.

### వేదిక్ మ్యాథ్స్, అబాకస్ పోటీల్లో
## రాష్ట్రస్థాయిలో కాంతి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న యాజమాన్యం

**నవతెలంగాణ-ఆర్మూర్**

విశ్వం ఎడ్యుటెక్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి వేదిక్ మ్యాథ్స్-అబాకస్ పోటీలలో పెర్కిట్ కాంతి హై స్కూల్ కి చెందిన రుద్రాన్ష్ రెడ్డి , స్వజిత్ రెడ్డి వేదిక్ మ్యాథ్స్ లో రాష్ట్రస్థాయిలో మొదటి , రెండవ స్థానాలను కైవసం చేసుకున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి ఆదివారం తెలిపారు. వేదిక్ మ్యాథ్స్ లో గడ్డం శివ, అబాకస్ లో గడ్డం వర్షిత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో మన్నన పొందారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వారిని అభినందిస్తూ వారు ఇటువంటి విజయాలు ఇంకెన్నో సాధించాలని, ప్రతి విద్యార్థి ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకొని సమిష్టి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని ఆటపాటలు మరియు చదువుకు సమప్రధాన్యతనిస్తూ అన్ని విభాగాల్లో రాణించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో పాల్గొనాలి

- ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ
- రాష్ట్ర సీనియర్ మహిళల సాఫ్ట్‌బాల్ పోటీలను ప్రారంభించిన ఎస్‌హెచ్‌వో



మాట్లాడుతున్న ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ

**నవతెలంగాణ-ఆర్మూర్**

యువత క్రీడల్లో తప్పనిసరిగా పాల్గొనాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ అన్నారు. 11వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ మహిళల సాఫ్ట్ బాల్ పోటీలను ఆదివారం పట్టణంలోని మినీ స్టేడియం జడ్పిహెచ్ఎస్ బాయ్స్ క్రీడా మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడల్లో తప్పనిసరి పాల్గొనాలని, క్రీడల్లో పాల్గొనడం వల్ల సామాజిక అభివృద్ధితోపాటు మంచి నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, మంచి నిర్ణయాలు తీసుకొని జీవితంలో అనుకున్నది సాధించడానికి మనోధైర్యాన్ని ఇస్తాయని అన్నారు. రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ.. ఈ టోర్నమెంట్లో వివిధ జిల్లాల 20మహిళల జట్లు 320 మంది క్రీడాకారులు 100 మంది అఫీషియల్స్ పాల్గొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ టోర్నమెంట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఫిబ్రవరి 22 నుండి మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లాలో జరిగే జాతీయ పోటీలకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సాఫ్ట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి కే.శోభన్ బాబు, మండల విద్యాధికారి రాజా గంగారం, ప్రధానోపాధ్యాయులు పుప్పాల లక్ష్మీ నర్సయ్య, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, రోటరీ అధ్యక్షులు రజినిష్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా బేస్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కోఫూరి సంగీత్ రావు, జిల్లా సంయుక్త కార్యదర్శులు, మర్కంటి సుజాత, చిప్ప నవీన్, బానోత్ విట్టల్, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, మెదక్ జిల్లా కార్యదర్శి శ్యాం సుందర్ శర్మ, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి గంగాధర్, వివిధ జిల్లాల కార్యదర్శులు కోచ్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన


సంఘభవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఆకుల లలిత

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

(మున్నూరు కాపులు) పటేల్ ల ఐక్యతకు నేడు పునాది పడిన మధుర క్షణమని, మున్నూరు కాపులు ఐకమత్యంతో ఉంటూ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని డిచ్ పల్లి మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత రాఘవేందర్ అన్నారు. ఆదివారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామ శివారులో మున్నూరు కాపు పటేల్‌ల సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అకుల లలిత రాఘవేందర్ మాట్లాడుతూ.. ఐక్యమత్యంగా ఉంటే అన్ని సాధించుకోవచ్చని భవన నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలను అందజేసే విధంగా కృషి చేస్తానన్నారు. మండలంలోని సంఘ భవనం అందంగా నిర్మించే విధంగా చూడాలన్నారు. ఇందల్‌వాయి మండల మున్నూరుకాపు సంఘం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రోజని అకుల లలిత పునరుద్ఘాటించారు. నేను కూడా మండల వారేనని పేర్కొన్నారు. అనంతరం సంఘ సభ్యులు ఆకుల లలితకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్ మండల అధ్యక్షులు గుట్ట గంగాధర్, ప్రధాన కార్యదర్శి సాదు రవి, క్యాషియర్ ఎల్ ఐ సిగంగాధర్, శ్రీనివాస్, గోపు గోపాల్, రాజన్న, గంగారాం, విఠల్, ఆయా గ్రామాలకు చెందిన మున్నూరు కాపు సంఘ సబ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ స్మైల్‌లో 60మంది పిల్లలు పట్టివేత

- ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ
- కౌన్సెలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగింత

**నవతెలంగాణ-కంఠేశ్వర్**



నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో జనవరి 01 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కొనసాగిందని ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సి.హెచ్.సింధు శర్మ తెలిపారు. ఈ ఆపరేషన్ స్మైల్-11 ముఖ్య ఉద్దేశం 18 సంవత్సరా ల్లోపు పిల్లలు తప్పిపోయిన, వదిలి వేయబడిన, కార్మికులుగా ఉన్న బాలబాలికలు ఉన్నట్లయితే అలాంటి వారి సమాచారం సేకరించి, వారితో పని చేయించిన యజమానిపై కేసు నమోదు చేయడం లేదా వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించడం, తల్లి దండ్రులు లేని వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటి (సిడబ్ల్యూసి) వారికి అప్పజెప్పడం జరుగుతుందని తెలియజేశారు. ఈ ఆపరేషన్ స్మైల్-11లో భాగంగా నిజామాబాద్ కమిషనరేటు పరిధిలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్‌లో మొత్తం 60 మంది పిల్లలను పట్టుకున్నట్టు సూచించారు. ఇందులో నిజామాబాద్ డివిజన్ రెండవ పోలీస్ స్టేషన్ నందు ఒక్క యజమానిపై, ఆర్మూర్ డివిజన్ నందిపేట్ పోలీస్ స్టేషన్ నందు ఒక్క యజమానిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్టు తెలిపారు. మిగిత పిల్లలను సి.డబ్ల్యూసి వారి ఆదేశాల మేరకు వారి వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగిందన్నారు. అలాగే తప్పిపోయిన పిల్లల వివరాలను దర్పన్ యాప్ నమోదు చేసి వారి అడ్రస్‌లను గుర్తించడానికి ప్రయత్నించడం జరిగిందన్నారు.

ఈ ఆపరేషన్ స్మైల్-11లో పట్టుకున్న పిల్లల వివరాలు ఇలాఉన్నాయి.. నిజామాబాద్ సబ్ డివిజన్ 21, ఆర్మూర్ సబ్ డివిజన్ 16, బోధన్ సబ్ డివిజన్ 23, మూడు సబ్ డివిజన్‌ల వారీగా గుర్తించిన బాలల మొత్తం వివరాల సంఖ్య 60గా గుర్తించామన్నారు. మొత్తం మూడు సబ్ డివిజన్‌లో కౌన్సిలింగ్ చేసి 60 మందిని వారి కుటుంబ సభ్యులకు అందజేసామని వివరించారు.

## గల్ఫ్ కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ

- టిజిఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్

**నవతెలంగాణ-బాల్కొండ/భీంగల్‌రూరల్**


గల్ఫ్‌లో కార్మికులతో ఈరవత్రి అనిల్

గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టీజీఎండిసి చైర్మన్, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ అన్నారు. దుబాయిలో గల్ఫ్ కార్మికుల లేబర్ క్యాంపును ఆదివారం బాల్కొండ మాజీ ఎమ్మెల్యే అనిల్ సందర్శించారు. గల్ఫ్ కార్మికుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికుల కష్టాలను స్వయంగా చూడడానికే లేబర్ క్యాంపునకు వచ్చానని సోషల్ మీడియా వేదికగా ఆయన ఆదివారం వెల్లడించారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రలో ఆర్మూర్ వచ్చినప్పుడు గల్ఫ్ కార్మికుల సమస్యలు విన్నారని, గత ప్రభుత్వంలో గల్ఫ్ కార్మికులకు కనీసం బీమా కూడా చేయలేదని, భూమి ఉన్న రైతు చనిపోతే బీమా ఇస్తున్నప్పుడు భూమి లేక ఉపాధి కోసం గల్ఫ్‌కు వచ్చే కార్మికుడు చనిపోతే బీమా ఎందుకు ఉండకూడదని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు ఐదు లక్షల బీమా పథకం పెట్టిందని, భూమిలేని కూలీలకు ఏడాదికి 12వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం 6వేల పాఠశాలలను మూసేశారని పేదల పిల్లలు ఎక్కడ చదువుకోవాలని అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అవగానే 11వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారు. 55 వేల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేశారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ భర్తీలు జరుగుతున్నాయని అన్నారు.

స్కిల్ లేకపోవడం వల్లే మన వాళ్ళు గల్ఫ్ వచ్చి లేబర్లుగా బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్కిల్ నేర్చుకుంటే ఇవే గల్ఫ్ కంపెనీలు అత్యధిక జీతాలు చెల్లించి కొలువులు ఇస్తారని అన్నారు రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్సిటీతో పేద పిల్లలకి ఎక్కువ లాభం జరుగుతుందని తెలిపారు. మూడు టర్ములు కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండి గల్ఫ్ కార్మికుల కష్టాల గురించి పట్టించుకోలేదని, 15 లక్షల మంది గల్ఫ్ కార్మికులు నెలనెలా వారి కుటుంబాలకు పంపే 4.80లక్షల కోట్లు ఫారిన్ కరెన్సీగా వస్తుందని తెలిపారు. బిజెపికి గల్ఫ్ కార్మికులకు పట్ల బాధ్యత లేదా అని అన్నారు. నేను గల్ఫ్ కార్మికుడి బిడ్డనని తన మాదిరిగా కాకూడదని నాన్న నన్ను బాగా చదివించాడని అందుకే ఒక గల్ఫ్ కార్మికుడి బిడ్డనైన నేను ఎమ్మెల్యే స్థాయికి ఎదిగానని, గల్ఫ్ కార్మికుల కష్టాలు, సమస్యల పరిష్కారానికై నిరంతరం గల్ఫ్ వస్తూ ఉంటానని గల్ఫ్ కార్మికులకు భరోసా ఇచ్చారు.

## గంగనీళ్లతో గ్రామదేవతలకు అభిషేకాలు

**నవతెలంగాణ-ఆర్మూర్**

పట్టణంలోని సర్వసమాజ్, ప్రజా ఐక్య సమితి ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు శనివారం రాత్రి పోచంపాడ్‌లోని గోదావరి నదికి చేరుకొని గంగా స్నానం ఆచరించి గంగాజలాలు తీసుకువచ్చారు. సంఘ సభ్యులు డప్పు వాయిద్యాలతో గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్వసమాజ్ ప్రజా ఐక్యసమితి కార్యదర్శి కర్తన్ దినేష్, చేపూర్ ధనుంజయ్, లక్కాకుల రంజిత్, నర్మే గంగారెడ్డి, దొండీ శ్యామ్, చక్రీ, భూమన్న, సదర్ల గుండేటి మహేష్, డి. రాజు, చిట్టి శ్రీనివాస్, సిద్దాపురం లింగన్న, దొడ్ల గోపాల్, నల్ల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

**ఆలూరు మండల కేంద్రంలో....**

వీడీసీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా గంగనీళ్ల అభిషేకం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, సమృద్ధి కోసం ప్రతి సంవత్సరం లాగే ఈ అభిషేకాన్ని చేపడుతున్నట్లు వీడీసీ అధ్యక్షులు బార్ల ముత్యం తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పంటలు విస్తారంగా పండాలని, గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందాలని ప్రజలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు తిర్మన్ పల్లి నవనీత్, కేశపల్లి గంగారెడ్డి, సుమన్, జాన్, అశోక్, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్‌లో...**

పట్టణంలోని కోటార్మూర్ లో విడీసీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం గ్రామదేవతలకు గంగ నీళ్ల కార్యక్రమంలో భాగంలో ముఖ్య అతిథి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, డైరెక్టర్ మామిడ శేఖర్ రెడ్డి, 5వ వార్డు మాజీ కౌన్సిలర్ శాల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుంచి కాపాడండి

- ప్రజావాణిలో బాధితుని ఫిర్యాదు
- పట్టించుకోని అధికారులు

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**


ఫారెస్ట్ బౌండరీ పిల్లర్ ఉన్నచోట నిర్మించిన కాంపౌండ్


కబ్జాభూమిలో చేపట్టిన కాంపౌండ్ నిర్మాణం

తన భూమిని కబ్జా చేస్తున్నారని పోలీస్ శాఖకు, కలెక్టర్‌కు, ఫారెస్ట్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా కబ్జాదారులకే చెందినదని అంటున్నారని బాధితుడు వాపోతున్నాడు. నిజామాబాద్ నగరంలోని నాగారం ప్రాంతంలోగల మైనారిటీ గురుకుల పాఠశాలల పక్కన 2005లో సర్వే నెంబరు 2164లో జీవనోపాధికోసం సయ్యద్ నిమత్ తండ్రికి ఓనర్‌షిప్ సర్టిఫికెట్ ఇచ్చారు. సర్వేనెంబర్ 2166 కు సంబంధించిన వారు వచ్చి ఆ స్థలాన్ని కబ్జా చేస్తు కాంపౌండ్ వాల్‌ను నిర్మించుకొని కబ్జా చేస్తున్నారని సయ్యద్ నిమత్ ప్రజావాణిలో గతనెల 27న ఫిర్యాదు చేశారు. అయిన ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదని బాధితుడు ఆరోపిస్తున్నాడు. ఇదంతా జరుగుతున్నప్పటికీ అధికారులు ముందస్తుగానే పంచనామా చేసి పత్రాలను సర్వే నెంబర్ 2166 వారికే చెందిందని తెలపడం విడ్డూరమని బాధితుడు ఆరోపిస్తున్నాడు. తమ తండ్రి 50 సంవత్సరాల క్రితం నుండే నిజామాబాద్ లో నిరుపయోగంగా ఉన్న ఎముకలను తీసుకువచ్చి అక్కడ ఒక దగ్గరకు చేర్చి అదే స్థలంలో నివాసం ఉండేవాడని అంటున్నారు. సేద తీర్చుటకు రేకుల షెడ్డును వేసుకున్నారని తెలిపినా కొందరు రాజకీయ నాయకుల అండదండలతో స్థలాన్ని కబ్జా చేసేందుకు ముందుకు వస్తున్నారని వాపోతున్నాడు. నాయకులు ప్రభుత్వం మా చేతిలో ఉందని ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బాధితుడు ఆరోపిస్తున్నారు.

**ఇతరులది అనడం ఎంతవరకు సమంజసం..**

ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ స్థలం విషయంలో న్యాయం చేయాలని, గతంలో ప్రభుత్వం 19-6-2005లో ఓనర్ షిప్ సర్టిఫికెట్ ఎమ్మార్వో ద్వారా అందించారని, 02-07- 2011 లో ఆర్డిఓ ద్వారా అందించారని బాధితుడు తెలిపారు. 21-03-2013 లో ఆన్లైన్ పహాని ద్వారా ప్రభుత్వం ఆమోదించిందని, పట్టా పాస్ బుక్కును తమ తల్లి సయ్యద్ కమర్ భాను, తండ్రి సయ్యద్ కుంద్‌మీర్‌ల పేరుతో పట్టా అందించారని, దానిని మళ్లీ అధికారులు ఇతరులది అని తెలపడం ఎంతవరకు సరైనదో అధికారులకే తెలియజేయాలని అంటున్నారు.

**న్యాయం చేయండి..**

అధికారులు పట్టా పాస్ బుక్ ను (సర్వే నెంబర్ 2164) అందించిన దానిని సర్వే నెంబర్ 2166 కు చెందిన వారికి ఈ స్థలం వర్తించునని చెప్పడం ఏంటని, మైనారిటీ రెసిడెన్షియల్ పక్కన ఉన్న మా స్థలాన్ని (అథర్ అలీ, ఫహీమ్, నవీద్, అఫన్) కబ్జా చేస్తున్నారని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్కడ ఉన్న ఫారెస్ట్ బౌండరీని లెక్కచేయకుండా కాంపౌండ్‌వాల్‌ను నిర్మిస్తున్నారని ఆయన ఆరోపిస్తున్నారు. వారికి ప్రస్తుతం ప్రభుత్వం అండదండలు ఉన్నాయని, వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. అధికారులు న్యాయబద్ధంగా ఆ స్థలాన్ని కేటాయించాలని ఫారెస్ట్, రెవెన్యూ, పోలీస్, కలెక్టర్లను కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని సయ్యద్ నిమత్ కోరారు.

## నిజామాబాద్‌కు స్మార్ట్ సిటీ ఇవ్వాల్సిందే

- నార్త్ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం చైర్మన్ డాక్టర్ కేశవులు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**



కేంద్ర బడ్జెట్‌లో ఈసారైనా రాష్ట్రానికి అదనపు నిధులు దక్కుతాయని, తగిన తోడ్పాటు లభిస్తుందని తెలంగాణ ప్రాంత ప్రజలు ఆశించారని కానీ వారికి నిరాశే మిగిలిందని నార్త్ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బి కేశవులు అన్నారు. నిన్న కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్పందిస్తూ.. జాతీయ స్థూల జాతీయోత్పత్తిలో తెలంగాణ వాటా 5.1 శాతంగా ఉందని, కానీ తాజా కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం లేదని, గిరిజన యూనివర్సిటీకి నిధులు సహా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డాక్టర్ బి కేశవులు అన్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణకు మరీ అన్యాయం జరిగిందని, నిజామాబాద్ లేదా అదిలాబాద్‌కు కనీసం స్మార్ట్ సిటీనైనా కేటాయించలేదని, ముగ్గురు ఎంపీలను భారీ మెజార్టీతో గెలిపించినప్పటికీ ఉత్తర తెలంగాణపై కేంద్రం ఏమాత్రం ఔదార్యం చూపించలేదని డాక్టర్ కేశవులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఎంపీలు పదే పదే ఢిల్లీ పర్యటనలు చేసినా ఫలితం లేకుండా పోయిందని దుయ్యబట్టారు. తాజా బడ్జెట్‌లో తెలంగాణకు హక్కుగా వచ్చే వాటాలే తప్ప ప్రత్యేకమైన కేటాయింపులు ఏమీ లేవని, కొత్త బడ్జెట్ ప్రకారం పన్నుల్లో వాటా, కేంద్ర పథకాలు, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ల ద్వారా రాష్ట్రానికి వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26లో రూ.45 వేల కోట్లు అందనున్నాయని. సెంట్రల్ జీఎస్టీ, ఇన్కమ్ ట్యాక్స్, సీజీఎస్టీ, కస్టమ్స్ ట్యాక్స్, ఎక్సైజ్ డ్యూటీ, సర్వీస్ ట్యాక్స్, కార్పొరేట్ ట్యాక్స్ ద్వారా కేంద్రానికి సమకూరే ఆదాయంలో రాష్ట్రానికి నిర్ణీత వాటా ప్రకారం 2.102 శాతం నిధులు అంటే రూ.29,890 కోట్లు మాత్రమే తెలంగాణకు వస్తున్నాయని డాక్టర్ కేశవులు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని చిన్నచూపు చూడడం ఎంతవరకు సమంజసం

**పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని పాలించి భ్రష్టు పట్టించింది**
**రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి**

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని చిన్న చూపు చూడడం ఎంతవరకు సమంజసమని, పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని పాలించి భ్రష్టు పట్టించిందని, బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రజలకు ఎలాంటి అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ముందుగా ముదిరాజ్ సంఘం జెండాను ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు ఇమ్మడి గోపి ఆవిష్కరించారు. అదివారం ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామంలో పెద్దమ్మ తల్లి 15 వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెద్దమ్మతల్లి అలయ అభివృద్ధికి తనవంతుగా 10లక్షల రూపాయలు కల్యాణ మండపా నిర్మాణానికి అందజేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే తమ ప్రభుత్వంపై బిజెపి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పట్ల కేంద్ర మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. మరోవైపు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సైతం రాజ్యాంగాన్ని మార్చాలనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి 22కోట్ల రూపాయలు మంజూరు చేశానని, రూరల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ముదిరాజు ఆడపడుచులు ఇంటింటికీ బోనాలు తెచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పెద్దమ్మతల్లి పండగకు భారీగా జనాలు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్న సత్రం నిర్వహించారు. ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జాతీయ కార్యవర్గ సభ్యులు ఇమ్మడి గోపి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండలాల అద్యక్షులు అమృత పూర్ గంగాధర్, మోత్కురి నవీన్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి ఆనంద్ , ఆలయా అభివృద్ధి కమిటీ సభ్యులు లోకాని గంగారం, వాచర్ మల్లయ్య ,గంగా సాయిలు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ మొచ్చగోపాల్, లోకాని గోపి, మెండే అశోక్, కేపీ గంగారం, చంటి, దశరథ్, నారాయణ, ముదిరాజ్ కుల సంఘ సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం | ఫిబ్రవరి 03, 2025 | www.navatelangana.com


## ఎండిన పసుపు తీసుకురండి.. అధిక ధర పొందండి

- వాల్‌పోస్టర్ల ద్వారా ఎంఎంసి ప్రచారం

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

పసుపు పంట పండించిన రైతులు అధిక ధరలు పొందాలని

వ్యవసాయ మార్కెట్ కమిటీ శాఖ నిజామాబాద్ వారు నగరంలో పలు చోట్ల వాల్ పోస్టర్లను ఆదివారం అతికించి విస్తృతంగా ప్రచారం చేశారు. అదేవిధంగా పసుపు రైతులున్న గ్రామణ ప్రాంతాలలో ప్రచారం కొనసాగించారు. ఈ గోడ ప్రతులలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ముప్ప గంగారెడ్డి పలు సూచనలు చేశారు. నిజామాబాద్ మార్కెట్ యార్డులోకి పచ్చి పసుపును రైతు సోదరులు తీసుకురావద్దని అన్నారు. బాగా ఎండి, శుభ్రం చేసిన పసుపును మాత్రమే అమ్మకానికి తీసుకొచ్చి మంచి ధర పొందాలని కోరారు. బాగ ఎండిన పసుపు ఎక్కువ మంది వ్యాపారులు కొనుగోలు చేస్తారని, తూకం వేయడం తేలిక, రవాణ చేయడం సులభం దానితో మంచి ధర వస్తుందని తెలిపారు. పచ్చి పసుపు తూకంలో ఎక్కువ బరువు వచ్చినా ధర తక్కువ వచ్చి నష్టం వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకే బాగా ఎండిన పసుపును మాత్రమే తీసుకురావలని వ్యవసాయ మార్కెట్ కమిటి నిజామాబాద్ వారు గోడ పత్రికలలో కోరారు.

## జక్రాన్‌పల్లిలో అగ్ని పమాదం

- మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది



**నవతెలంగాణ-జక్రాన్‌పల్లి**

మండల కేంద్రంలో అగ్ని ప్రమాదం జరగగా అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పినట్టు ఎస్సై తిరుపతి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండల కేంద్రంలో బస్టాండ్ పక్కన గల షెడ్డులో మంటలు రాగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మంటలు పెట్టడం వల్ల పంటలు వస్తున్నట్టు వందనం వరకు డయల్ చేసి చెప్పగా, పోలీస్ స్టేషన్ ద్వారా అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం ఇవ్వగా అగ్నిమాపక సిబ్బంది తమ వాహనంతో వచ్చి మంటలు ఆర్పి వేశారని ఎస్ఐ తెలిపారు.

# క్రీడాస్ఫూర్తితో దేశభక్తి పెంపొందుతుంది

- డిసిపి (అడ్మిన్) బస్వారెడ్డి
- హెూరా హెూరీగా వెల్నెస్ హాస్పిటల్స్ క్రికెట్ లీగ్
- బహుమతులు అందజేసిన డిసిపి అడ్మిన్ బస్వారెడ్డి

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

క్రీడాస్ఫూర్తి వల్ల యువతలో దేశ భక్తి పెంపొందుతుందని డిసిపి (అడ్మిన్) బస్వారెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1 వరకు క్రికెట్ లీగ్‌ను ఎండి సుమన్‌గౌడ్, అసద్ ఖాన్, వివేక్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బొడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా 24 టీమ్స్ పేర్లు నమోదు చేసుకున్నాయి. క్రికెట్ లీగ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిపి (అడ్మిన్) బస్వారెడ్డి హాజరయ్యారు. క్రీడల్లో గెలుపొందిన విన్నర్ టీం తెలంగాణ యూనివర్సిటీ, రన్నర్ టీం చాణక్య డిగ్రీ కళాశాల నిర్మల్ టీంలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు పది లక్షల విలువ చేసే హెల్త్ కార్డులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. యువతకు క్రీడలు ఎంతో ముఖ్యమని, క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వెల్నెస్ హాస్పిటల్స్ క్రికెట్ లీగ్ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. నిజామాబాద్‌లో క్రికెట్ లీగ్‌ను ఏర్పాటు చేసి నిజామాబాద్, కామారెడ్డి, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, నిర్మల్ నుంచి వివిధ కళాశాలల నుంచి టీమ్స్ వచ్చేలా చొరవ చూపి, దిగ్విజయంగా పూర్తిచేసిన వెల్నెస్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్‌ను అభినందిస్తున్నామన్నారు. ఈ క్రీడలను ప్రతి సంవత్సరం ఇలాగే కొనసాగించాలని సూచించారు. హైదరాబాదులో వెల్నెస్ హాస్పిటల్ ఎన్నో వైద్య సేవలు అందిస్తుందని, నిజామాబాదులో ఏడవ బ్రాంచ్‌ను ఏప్రిల్‌లో ప్రారంభించడం జిల్లా ప్రజలకు సువర్ణ అవకాశమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, నార్త్ ఎంఆర్ఓ నాగర్జున, క్లస్టర్ హెడ్ భార్గవ్, జీఎం మన్నె రాజేష్, శ్రీధర్, నీల మహేష్, వెల్నెస్ హాస్పిటల్ సిబ్బంది, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




గెలుపొందిన జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న డిసిపి అడ్మిన్ బస్వారెడ్డి

## పదవ తరగతి విద్యార్థులకు విజయ స్ఫూర్తి కార్యక్రమం



**నవతెలంగాణ-ఆర్మూర్**

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కాంతి హైస్కూల్లో ఆర్మూర్ ప్రైవేట్ స్కూల్ పదవ విద్యార్థులకు ట్రస్మా ఆధ్వర్యంలో ఆదివారం విజయ్ స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేట్ రిసోర్స్ పర్సన్స్, వివిధ సబ్జెక్ట్స్ నిపుణలతో పదో తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షల్లో ఏ విధంగా పరీక్షలు రాయాలి.. మార్కులు తెచ్చుకొనే విధంగా విద్యార్థులకు శిక్షణ ఇప్పించారు. సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌తో ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయులకు బోధన విషయంలో వారికి మెలుకువలు, కొత్త పంథాలో టీచింగ్ ఎలా చేయాలో ఉపాధ్యాయులకు తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్మ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ మధుసూదన్, సెక్రెటరీ రమేష్, ట్రెజరర్ రాఘవేంద్ర విజయ స్ఫూర్తి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వీరిని ట్రస్మా ప్రెసిడెంట్ మల్లయ్య, ప్రవీణ్ పవార్, వేణు, శ్రీభాషిత సుందర్, కాంతి గంగ రెడ్డి మానస గణేష్ నలంద ప్రసాద్, నలంద సాగర్, లిల్లీపుట్ రామకృష్ణ, విద్య గోపి, జెంటిల్ కిడ్స్ ప్రకాష్, బాల్కొండ శాంభవి మధుసూదన్ రాజు, కలిగోట్ సిద్ధార్థ గంగరెడ్డి వివిధ మండల కరస్పాండెంట్స్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్టేట్ మెంబర్‌షిప్‌తో సత్కరించారు. ఈసందర్భంగా ట్రస్మా స్టేట్ ప్రెసిడెంట్ మధుసూదన్ మాట్లాడుతూ ట్రస్మా ప్రైవేట్ స్కూల్ పదవతరగతి విద్యార్థులకు ఇలాంటి విజయ స్ఫూర్తి తరగతులు నిర్వహించడం గొప్ప ప్రోగ్రామ్ అని, ఉపాధ్యాయులకు టీచింగ్ విషయంలో కొత్త పంథాలో విద్యను బోధించడానికి ఇలాంటి తరగతులు ఎంతో ఉపయోగపడతాయని అని అన్నారు. సమావేశంలో ట్రశ్మ అడాప్ట్ కమిటీని మెంబర్స్ ని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీలో ఆర్కిడ్ క్రాంతి, నలంద ప్రసాద్, లిల్లీపుట్ రామకృష్ణ, సిద్ధార్థ గంగారెడ్డిని ఎన్నుకున్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## కంటైనర్ ఢీకొని ఒకరు మృతి



మృతి చెందిన నాగరాజు

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

మెదక్ జిల్లాకు చెందిన బత్తుల నాగరాజు (33) ద్విచక్ర వాహనంపై నిర్మల్‌లో పని ఉందని వచ్చి తిరిగి వెళ్తుండగా ఆదివారం ఉదయం ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రయాన్‌పల్లి గ్రామ శివారులో వెనుక నుండి వస్తున్న ఒక కంటైనర్ డీ కొనడంతో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్‌హెచ్‌ఓ మనోజ్ కుమార్ తెలిపారు. మృతుని భార్య మల్లెల రజినీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు ఎస్‌హెచ్‌ఓ వివరించారు.

## బిజెపి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో జిల్లాకు అన్యాయమే

- బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్, (బిఎల్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.సిద్దిరాములు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**



ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని ఆధిపత్య వర్గాల ముఖ్యంగా గుజరాత్ కార్పొరేట్ గుత్తేదారులకు కాసుల వర్షం కురిపించే విధంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్, బిఎల్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్,సిద్దిరాములు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తగిన నిధులు సాధించడంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన 8మంది బిజెపి ఎంపీలు విఫలమయ్యారని ఆరోపించారు. హైదరాబాద్ రాజధాని అభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రులు చుట్టు తిరిగి అనేక వినతి పత్రాలు ఇచ్చినా కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయలేదని తెలిపారు. తెలంగాణ జిల్లాల్లోని 10 లక్షల మంది బీడీ కార్మికుల సంక్షేమానికి ఎలాంటి నిదులు లేవని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కోసం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయికపోవడం కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తేటతెల్లం చేసిందన్నారు.

రైతాంగం, వ్యవసాయ కార్మికులకు, సంఘటిత రంగంలో పని చేస్తున్న కోట్లాదిమంది బహుజన శ్రామిక వర్గానికి, భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధి కంటే కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపద దోచిపెట్టే బడ్జెట్ అని విమర్శించారు. హైదరాబాద్ నుంచి పూనే, ముంబైకి అదుపు రైళ్లను సాధించడంలో కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల నుంచి హైదరాబాద్‌కు లింక్ చేస్తూ రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని, నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని సిద్దిరాములు డిమాండ్ చేశారు.

## నివాసాల్లోకి సాగునీరు



**నవతెలంగాణ-మోర్తాడ్**

వ్యవసాయ పంట పొలాలకు చెరువు, కాలువల ద్వారా నీరుని అందించడానికి నీరు వదలగా ఆ నీరు అధికమై కాలువల గట్ల పైనుండి నివాస గృహాల సముదాయాల వద్దకు చేరుతున్నాయి. గ్రామంలోని వ్యవసాయ పొలాల్లోకి ముసలమ్మ చెరువు ద్వారా నీటిని వదలడంతో కాలువల ద్వారా పంట పొలాలు నీరు వెళ్లాల్సి ఉంది. ఆ నీరు అధికంగా అవడంతో ఆ నీరు కాస్త వృథాగా నివాస గృహాల్లోకి వస్తున్నాయి. నీటి విడుదల కాస్త కొంచెం తగ్గించాల్సి ఉన్నప్పటికీ అధికంగా నీరు వదలడంతో పంట పొలాల్లోకి వెళ్లకుండా నివాస గృహాలకు రావడంతో నివాస ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నివాస గృహాల వద్ద నీటు గుంతల వద్ద నీటి నిల్వలు ఏర్పడి దోమలు పెరుగుతున్నాయని వాపోతున్నారు. అధికారులు నీటి సరఫరా కొంచెం తగ్గించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని గ్రామవాసులు కోరుతున్నారు.

## వెల్గటూర్ విద్యార్థి జాతీయ స్థాయికి ఎంపిక

**నవతెలంగాణ-మెండోర**

వెల్గటూర్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థి ఎస్.మనిదీప్ వేదిక్ మ్యాథ్స్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ అజ్మత్ పాష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత జనవరిలో వేదిక్ మ్యాథ్స్ పోటీలో ఎస్.మనిదీప్ 8వ తరగతి రాష్ట్ర స్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీలకు ఎంపిక కాగా 02.02 2025 ఆదివారం హైదారాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి వేదిక్ మ్యాథ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మనిదీప్ జాతీయ స్థాయికి ఎంపిక కావడంతో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ అజ్మత్ పాష ఆనందం వ్యక్తం చేశారు. మనిదీప్‌ను పాఠశాల ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

**నవతెలంగాణ-భీంగల్ రూరల్**

భీంగల్ మండలం పిప్రి గ్రామంలో ఆదివారం చత్రపతి శివాజీ విగ్రహాన్ని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ.. శివాజీ ధైర్యం, దేశభక్తితో ఉండేవారని, ప్రత్యేకంగా ఆడబిడ్డలని ఓ అమ్మలా అపరిమితమైన ప్రేమ చూపేవాడని, మనకు మార్గదర్శకంగా గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుండ్లకుంట్ల భక్తాంజనేయ స్వామి దేవాలయంలో చోరీ

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

మండల కేంద్రంలోని గుండ్లకుంట్ల భక్తాంజనేయ స్వామి దేవాలయంలో దొంగలు బీభత్సం సృష్టించారు. శనివారం రాత్రి గ్రామ శివారులో ఉన్న గుండ్లకుంట్ల భక్తాంజనేయ స్వామి దేవాలయం తాళం పగలగొట్టి అందులో ఉన్న వీరాంజనేయ స్వామి విగ్రహాన్ని, అదేవిధంగా రెండు రూముల తాళాలు పగలగొట్టి వాటిలో ఉన్న వస్తువులను దొంగలించుకునిపోయారని ఆలయ అర్చకురాలు లక్ష్మి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ అనిల్ రెడ్డి, పోలీసులు గుండ్లకుంట్ల భక్తాంజనేయ స్వామి దేవాలయంను పరిశీలించారు. ఘటన స్థలంలో క్లూస్ టీం సభ్యులు నిందితులను గుర్తించేందుకు ఆధారాలను సేకరించారు.

## జగదంబ దేవి రథోత్సవం, జాతరలో సునీల్ కుమార్

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

కమ్మర్ పల్లి మండలంలోని బషీరాబాద్ గ్రామంలో శ్రీ జగదాంబ దేవి రథోత్సవం, జాతర కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జగదంబా దేవికి ప్రజలతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సునీల్ కుమార్ కు జగదంబా దేవి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన భక్తులతో కలిసి అమ్మవారి రథాన్ని లాగారు.

# పరీక్షలకు సన్నద్ధం కావాలి

**నవతెలంగాణ-ఆర్మూర్**



మాట్లాడుతున్న పలువురు

మండలంలోని సురబిర్యాల్ గ్రామంలో ఈ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో. ఆదివారం హెూటల్‌కి పోదామ్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ... గ్రామస్థులతో ,రైతులతో పంటల దిగుబడి కనీస మద్దతు ధర, పంట గిట్టుబాటు ధరల గురించి, వ్యవసాయ కూలీల కొరత గురించి, వివిధ వృతులవారితో కొత్త సమస్యలు వాటి పరిష్కారం, విద్యార్థులతో రాబోయే పరీక్షలకు బాగా ప్రిపేర్ కావాలని కోరారు. యువకులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. వృత్తిలో ఎంత బిజీ ఉన్నా సమాజ సేవచ్చేయాలని అన్నారు. ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బాదం రాజ్ కుమార్, అర్గుల్ సురేష్ నర్సయ్య, గంగా మోహన్ చక్రు, రాం ప్రసాద్, విద్యా స్కూల్ సంస్థ అధినేత గోపి, పచ్చిమట్ల రమేష్ గౌడ్, నూకల శేఖర్, బంజారా కిరాద్, కొండి రామచందర్, నటరాజ్ గౌడ్, ఇస్తాక్, గంగా మోహన్, దాసరి శ్రీనివాస్, దుర్గ స్టోర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్స్‌తో పిల్లలకు వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చు

- మానవత సదన్‌లో హెల్త్ క్యాంప్

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

వ్యాక్సిన్స్ వల్ల పిల్లలకు ఎటువంటి వ్యాధులు క్యాన్సర్, టీబి, హార్ట్ ఎటాక్ లాంటి వాటి వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని వైద్యులు వివరించారు.ఆదివారం డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్పూర్‌లో ఉన్న మానవత సదన్‌లో ఇన్నర్‌వీల్ లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో సదన్ లో 9 నుండి 17 ఏళ్ల వయస్సుగల 53 మంది పిల్లలకు రెండవ డోస్ హెచ్‌విపి వ్యాక్సిన్ డాక్టర్ బండారు ఉషా బృందావన్ హాస్పిటల్ నిజామాబాద్ పర్యవేక్షణలో ఉచితంగా అందజేశారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్, మానవత సదన్ డాడి రాజీవ్ గాంధీ హన్మంతుకు, జిల్లా విద్యాధికారి అశోక్‌కు డాక్టర్ బండారు ఉషా కృతజ్ఞతలు తెలిపారు. ఈ వ్యాక్సిన్ అందచేసినందుకు మానవత సదన్ కేర్ టేకర్ అందే రమేష్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సందీప్, బృందావన్ హాస్పిటల్ సిబ్బంది ప్రియాంక, సౌమ్య, పూజ, చంద్రశేఖర్, సందీప్, సతీష్ మానవత సదన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్ల కోసం నిధుల మంజూరు పట్ల హర్షం

- టిపిసిసి అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

మండలంలోని వివిధ గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం కోసం రూ.33 లక్షలు మంజూరైనట్లు టిపిసిసి అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ ఆదివారం తెలిపారు. ఈ మేరకు నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్కకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సహకారంతో మండలంలోని పలు గ్రామాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద రూ.33లక్షల సీసీ రోడ్లను మంత్రి సీతక్క మంజూరు చేసినట్లు తెలిపారు. తన విన్నపాన్ని ప్రత్యేకమైన దృష్టితో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా సిమెంటు రోడ్లు మంజూరు చేసిన పేదవారి సీతక్కకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద మండలంలోని ఉప్లూర్‌కు రూ.10 లక్షలు, నర్సాపూర్‌కు రూ.8లక్షలు, కమ్మర్‌పల్లికి రూ. 5లక్షలు, హాసకొత్తూర్‌కు రూ.10లక్షలు మంజూరైనట్లు ఈ సందర్భంగా వేణుగోపాల్ యాదవ్ తెలిపారు.

## నిత్యం ధ్యానం చేయాలి

**నవతెలంగాణ-ఆర్మూర్**



సుప్రసిద్ధ దేవస్థానం సిద్దులగుట్ట వద్ద నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రంలో ఆనంద ఆదివార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ పల్నాడు జిల్లా చిలకలూరిపేట నుండి విచ్చేసిన విద్యానంద భారతి మాట్లాడారు. మానవులు ఈర్ష్యద్వేషము అసూయ, కుట్ర లు అన్ని విడిచి పెట్టాలని నిర్మలమైన హృదయంతో నిర్మలమైన మనసుతో ధ్యానం చేసి జ్ఞానం పొందాలన్నారు. జిల్లాకు మొట్టమొదటిసారి రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, శివాలయం, రామాలయం ఎంతో అద్భుతంగా ఉందని సిద్దులగుట్ట ప్రపంచానికే ఆదర్శం అని అన్నారు. కార్యక్రమంలో పిఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, సిద్దేశ్వర పిరమిడ్ చైర్మన్ తిరుమల గంగారం, బద్దం దేవేందర్, నాగేల్లి గంగారెడ్డి, లింగారెడ్డి, సత్యనారాయణ, రాజు, అంకాపూర్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేలగొంతులు, లక్షల డప్పులు కరపత్రాలు, గోడ ప్రతులు ఆవిష్కరణ

**నవతెలంగాణ-జక్రాన్‌పల్లి**

మండల కేంద్రంలో వేల గొంతులు లక్షల డప్పులు గోడ పత్రాలు, కరపత్రాలు ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంకపల్లి రాములు మాదిగ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు లక్షల డప్పులు మహా ప్రదర్శనకు జక్రాన్‌పల్లి నుంచి వేలాదిగా డప్పులుతో బయలుదేరి విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ప్రతి గోడ పత్రి మండలంలో ఉన్న ప్రతి గ్రామానికి చేరాలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి మాదిగ ఇంటికి కరపత్రం చేరేలా చూడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వేల్పుల వరుణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నట్ట భావన, నట్టు తిరుపతి సింగర్ భూమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సుమన్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి దినేష్ మాదిగ, సునీల్ మాదిగ మండల కార్యదర్శి సతీష్ మాదిగ , ఎం ఎస్ పి మండల ఉపాధ్యక్షులు అబ్బయ్య మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు రాజేష్, సుమన్, రాజేష్ ఖన్నా , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**నవతెలంగాణ-నవీపేట్**

ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డబ్బులు, వేల గొంతులు, మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం చేయాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం పోస్టర్లను కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా గత 30 ఏళ్లుగా రాజీ లేని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు ఈనెల 7న జరిగే లక్ష డబ్బులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి బండెల చిరంజీవి , వెలుమల జీవన్, కొప్పిరిగా కిషన్ , పెరికే రాములు, మోచి సంగం మండల అధ్యక్షులు రవి, గంగాధర్,అశోక్ , దినేష్ కుమార్, అరే శంకర్ , వెంకట్ , తదితరులు పాల్గొన్నారు.

## బద్దం నర్సారెడ్డికి ఘన నివాళ్లు



**నవతెలంగాణ-భీంగల్ రూరల్**

మండలంలోని ముచ్కూర్‌లో గల భీంగల్ తాలూకా వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బద్దం నర్సారెడ్డి విగ్రహానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి దంపతులతోపాటు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయం అనేది మన దేశానికి వెన్నుముక లాంటిదని, వ్యవసాయం చేసే రైతు దేశానికి అన్నం అందించే అన్నదాత అని జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.